RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 138 పేజీలు - 08 బుధవారం 15 ఏప్రిల్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## దేశానికి గాంధీ, అంబేడ్కర్
# రెండు కళ్లు

బలమైన దేశంగా ఎదగడానికి బాబా సాహెబ్ కృషి

తెలంగాణలో దళితులు అభ్యున్నతికి పెద్దపీట

దళితబిడ్డలు ఉన్నత పదవుల్లో ఉంటే ఓర్వలేకపోతున్నారు

ప్రస్తుత డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం

అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 14:** దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేడ్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేడ్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని మిగతా2లో...

## వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో
# మహిళా రిజర్వేషన్లు

● చట్టసభల్లో వారి ఉనికి చాటేందుకు అవకాశం ● దేశ మహిళలకు లేఖలో ప్రధాని మోడీ వెల్లడి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 14:** రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలవుతాయని, దీంతో మన రాజ్యాంగం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ మేరకు ఆయన దేశ మహిళలకు ఓ లేఖ రాసి దాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. ప్రస్తుతం పలు రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారు. అదేవిధంగా చట్ట సభల్లోనూ వారి ఉనికిని చాటేందుకే ఈ రిజర్వేషన్ల ప్రక్రియ మిగతా2లో...

## బీహార్ నూతన సీఎంగా
# సమ్రాట్ చౌధరి

- బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఎన్నిక
- నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణం
- సీఎం పదవికి నితీశ్‌కుమార్ రిజైన్



2లో

## ఎపి పోలీస్ శాఖ
# కీలక నిర్ణయం

పెళ్లిళ్లు, పేరంటాలకు సెలవులు

జిల్లా ఎస్పీలకు లేఖలు రాసిన డిజిపి



2లో

## రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న
# ప్రజాప్రభుత్వం

● దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్ ● రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం ● అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు ● విపక్షాల తీరుపై మండిపడ్డ భట్టి విక్రమార్క



**తొలి అక్షరం/ఖమ్మం,ఏప్రిల్ 14 :** దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా కాంగ్రెస్ కార్యాయలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. నేడు దేశాన్ని ఏలుతున్న మిగతా2లో...

## పదేళ్ల దుర్మార్గ పాలనలో
# లక్షల దోపిడీ

● కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పి తీరాలి ● కెటిఆర్ పాదయాత్రలు చేసినా ప్రజలు నమ్మరు ● కాంగ్రెస్ కమిటీ బాధ్యత స్వీకారంలో పిసిసి చీఫ్



**తొలి అక్షరం/ఖమ్మం,ఏప్రిల్ 14 :** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దుర్మార్గమైన పరిపాలన చేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కేటీఆర్ పాదయాత్ర చేస్తానంటున్నారని.. ఆయన పాదయాత్ర కాదని.. ఏం చేసినా రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్‌ని క్షమించరని హెచ్చరించారు. కేసీఆర్.. అప్పులు చేసి ఫాంహౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పాదయాత్రకు ముందు మీ చెల్లి కవిత అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఈ మేరకు మాజీ మంత్రి కేటీఆర్‌పై మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్ల కేసీఆర్ హయాంలో ఏం చేశారని.. ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క లెక్కలతో సమాధానాలు అడుగుతుంటే కేసీఆర్ అండ్ కో సతమతమవు తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నేత సంతోశ్‌రావు ఎలా సంతోషంగా ఉన్నారో.. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆనందం ఏంటో మీ దోపిడీ

మిగతా2లో...


## అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం
# ఘనత కెసిఆర్‌దే

● గురుకులాల్లో రణ మృదంగం మోగుతోంది

● అంబేడ్కర్ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ నేత కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 14:** బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేడ్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేడ్కర్‌ను రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంటోంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేడ్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు. మిగతా2లో...



## పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు

- ప్రధాని మోడీతో ట్రంప్ ఫోన్ సంభాషణ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 14:** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తీవ్రరూపం దాల్చిన వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. దాదాపు 40 నిమిషాల పాటు వీరు సంభాషించినట్లు సమాచారం. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్-అమెరికాల మధ్య ద్వైపాక్షిక సహకారం, హర్మూజ్ జలసంధిని తెరవడంపై ప్రధానంగా చర్చించినట్లు ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా మిగతా2లో...

## ప్రజలను బంట్రోతుగా
# చూస్తున్నారా?

● లక్ష్మణ్ వలసపోయరాని విమర్శలా ● ఇందిర,రాహుల్, ప్రియాంక ఎక్కడ పోయారు ● ఉత్తరాది, దక్షిణాది అంటూ విభేదాలు సృష్టిస్తారా..? ● రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 14 :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని.. ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడొద్దని, వాస్తవాలు మా ట్లాడాలని సూచించారు. రేవంత్ రెడ్డి వ్యా ఖ్యలు బాబా సాహెబ్ అంబేడ్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు.

మిగతా2లో...

# దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామ న్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతు న్నారంటూ విమర్శించారు. గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేక పోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తు న్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేడ్కర్ మార్గదర్శనం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టాం. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుంది. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయి. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారు. తెలంగాణకు తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తాం అని సీఎం తెలిపారు.

# అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే

(మొదటి పేజీ తరువాయి)

అంబేడ్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయకుండా ఆయనను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. దళిత బంధు లాంటి పథకాలను తీసుకొచ్చిన కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని మాజీ మంత్రి విమర్శించారు. లక్షన్నర కోట్ల కాంట్రాక్టుల్లో 72 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మూసి కాంట్రాక్టు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ మోసాలను రాష్ట్రంలోని ప్రతి దళిత, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చేర్చి పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు కేసీఆర్ హాజరవుతాని ప్రకటించారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌పై బహిరంగ సభలు నిర్వహించేలా ఎ÷-లాన్ చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలని బీజేపీని డిమాండ్ చేశామని.. అసెంబ్లీలో తీర్మానం కూడా చేశామని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్లకు ఏ మాత్రం గౌరవం ఉన్నా స్పందించే వారన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే అని.. అంబేడ్కర్ అంటే గిట్టని వారే అని విమర్శించారు. అంబేడ్కర్‌ను కొందరి వాడుగా చిత్రీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. మహాత్మా గాంధీ లాగే అంబేడ్కర్ అందరి వాడని స్పష్టం చేశారు. 'జై భీమ్, జై కేసీఆర్, జై తెలంగాణ' నినాదాలతో ముందుకు సాగుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజాప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు. పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.
గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు.

పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలని కిషన్ రెడ్డి హితవు పలికారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రేవంత్ రెడ్డి రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు. లక్ష్మణ్ వలస పోయారని రేవంత్ రెడ్డి అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ బుద్ధితో నడిపిస్తే, రేవంత్ రెడ్డి డబ్బులతో నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కి అధికారికంగా కోశాధికారిగా పని చేస్తున్నారని సెటైర్లు గుప్పించారు. డీలిమిటేషన్‌తో ఎన్ని సీట్లు పెరుగుతాయనేది పార్లమెంట్ సమావేశాల్లో తెలుస్తోందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి హైబ్రిడ్, జీడీపీ పరంగా సీట్లు పెరగాలని అంటున్నారని, ప్రపంచలో ఇది ఎక్కడ లేదని అన్నారు. అలాంటప్పుడు అసెంబ్లీ సీట్లు ఆదిలాబాద్, ఖమ్మంలో తగ్గిస్తారా.. అని ప్రశ్నల వర్షం కురిపించారు. హైదరాబాద్‌లో మాత్రమే సీట్లు పెంచుతారా..అనేది రేవంత్ రెడ్డి చెప్పాలని నిలదీశారు. 70 శాతం రెవెన్యూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచే వస్తోందని తెలిపారు. దేశంలో రాహుల్ గాంధీ తర్వాత అంతటి మేధావి రేవంత్ రెడ్డినేనని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు

# భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేడ్కర్ కృషి

- ఆయన రాజ్యాంగంతో ఐక్యంగా దేశం అభివృద్ధి
- జయంతి వేడుకల్లో మాజీమంత్రి హరీష్ రావు



**తొలి అక్షరం/సిద్దిపేట,ఏప్రిల్ 14 :** ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా ఉందంటే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి వల్లేనని ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు ముక్కలవుతున్నాయని, అంతర్గత యుద్ధాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో 28 రాష్ట్రాలు ఉన్నా దేశం ఒక్కటిగా వర్ధిల్లుతుందన్నారు. అందుకు అంబేడ్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం తడకపల్లిలో బాబాసాహెబ్ విగ్రహాన్ని హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ కొందరివాడు కాదని.. అందరి వాడని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..'చాలా దేశాలు విడిపోతున్నాయి. అంతర్యుద్ధాలతో సతమతమవుతున్నాయి. స్వాతంత్య్రం వచ్చి ఇన్నేళ్లయినా దేశం ఒక్కటిగానే ఉంది. అందుకు అంబేడ్కర్ మహానుభావుడే కారణం. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలకు ఓటు హక్కు రావడానికి చాలా దశాబ్దాలు పట్టింది. కానీ, మన రాజ్యాంగంలో మహిళలు, పురుషులు, కోటీశ్వరులు, పేదవారనే తేడా లేకుండా అంబేడ్కర్ అందరికీ ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్య స్ఫూర్తికి నాంది పలికారని గుర్తు చేశారు. ఆయన చాలా పేద కుటుంబంలో జన్మించారు. యువత బాబాసాహెబ్‌ను చూసి స్ఫూర్తి పొందాలి. అణగారిన వర్గాల కోసం ఆయన కృషి చేశారు. దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పథకాన్ని మాజీ సీఎం కేసీఆర్ తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ డిక్లరేషన్ పెట్టి రెండున్నర ఏళ్లయినా ఒక్క హామీ అమలు చేయలేదు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వక మధ్యలోనే చదువులు ఆగిపోతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్‌ను డమ్మీ చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అంబేడ్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ఆగిపోయింది. సెక్రటేరియట్‌కి అంబేడ్కర్ పేరు పెట్టాం. దేశంలో ఏ రాష్ట్రం అలా చేయలేదు. అంబేడ్కర్ ఆలోచనతోనే తెలంగాణ వచ్చింది. 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ పెట్టారని రేవంత్ రెడ్డి ఆ విగ్రహానికి కనీసం పూలమాల కూడా వేయడం లేదని అన్నారు.

# పదేళ్ల దుర్మార్గ పాలనలో లక్షల దోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

ఎంతో.. మీ చెల్లెలు కవిత చెబుతోందని సెటైర్లు గుప్పించారు. పదేళ్లు దోపిడీకి అలవాటు పడి నేడు పదవులు కోల్పోయి ప్రజల ఆగ్రహానికి గురై నేడు విలవిలలాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ అండ్ కో పిచ్చిమాటలు మాట్లాడుతూ అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దేశంలో ప్రధాన పాత్ర పోషిస్తోందని చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లా.. కాంగ్రెస్‌కి ఎప్పుడూ అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న పీవీ నరసింహ రావు దేశ ప్రధాని అయ్యారని ప్రస్తావించారు. ఇది ఒక్క కాంగ్రెస్‌కే సాధ్యమని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలని మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో నేడు తెలంగాణలో అధికారంలోకి వచ్చామని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని సమూలంగా వారికి నచ్చినట్లుగా మార్చేందుకు మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే.. కాంగ్రెస్ అడ్డుకుందని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాట ఫలితంగా కులగణన చేశారని ప్రస్తావించారు. కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్తలు కీలక పదవులు పొందారని అన్నారు. భట్టివిక్రమార్క చేసిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోయిందని ఉద్ఘాటించారు. ఖమ్మం గడ్డపై నిలబడి చెబుతున్నా.. వచ్చే ఎన్నిక కాదని.. ఆ తర్వాత వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. చేతనైతే తమ విజయాన్ని అడ్డుకోవాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తాము నెరవేరుస్తున్నామని తెలిపారు.

# వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

మొదలుపెట్టాం. పార్లమెంట్‌లో ఏప్రిల్ 16 నుంచి జరగనున్న మూడు రోజుల సమావేశాల్లో 'నారీ శక్తి వందనం అధినియమ్' బిల్లులో సవరణలు ప్రవేశపెడతాం. దీనిపై ఏమాత్రం ఆలస్యం జరిగినా అది భారతదేశ మహిళలకు అన్యాయం చేసినట్టే. 2029 లోక్‌సభ ఎన్నికల సమయానికి మహిళల రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని అంటూ దేశ మహిళలకు రాసిన లేఖలో మోదీ పేర్కొన్నారు. భారతదేశ కుమార్తెలు వారి హక్కుల కోసం జీవితాంతం వేచి చూడటం సబబు కాదు. చట్టసభల్లో వారి గొంతుకను గట్టిగా వినిపించే సమయం వచ్చింది. దీంతో ప్రజాస్వామ్యం కూడా దృఢంగా మారనుంది. జరగబోయే పార్లమెంట్ సమావేశానికి, రాజ్యాంగ సవరణ ఆమోదం కోసం, దేశం నలుమూలలా ఉన్న కోట్లాది మంది మహిళల ఆశీస్సులు కోరుకుంటున్నాను. మీరంతా మీ స్థానిక ఎంపీలకు లేఖ రాసి పార్లమెంట్ సభల్లో పాల్గొనాలని వారిని కోరండి' అని మోదీ ఆ లేఖలో రాసుకొచ్చారు. 2023 పార్లమెంటు సమావేశాల్లో నారీ శక్తి వందనం అధినియమ్' రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. చట్ట సభల్లో మహిళల రిజర్వేషన్లకు సంబంధించిన ఈ బిల్లులో సవరణలు జరుగుతున్నాయి. లోక్‌సభలో 1/3 వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని నిర్ణయించారు. అంటే మొత్తం 816 లోక్‌సభ స్థానాల్లో మహిళలకు దాదాపు 273 సీట్లను కేటాయించేలా చట్టంలో సవరణలు చేయనున్నారు.

# బీహార్ నూతన సీఎంగా సమ్రాట్ చౌధరీ

**తొలి అక్షరం/పాట్నా,14:** బీహార్ నూతన ముఖ్యమంత్రిగా బీజేపీ నేత, ఉప ముఖ్యమంత్రి సమ్రాట్ చౌధరీ బాధ్యతలు చేపట్టనున్నారు. రెండు దశాబ్దాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా అప్రతిహతంగా పాలన సాగిస్తున్న సీఎం నితీశ్‌కుమార్ మంగళవారం తన పదవికి రాజీనామా చేశారు. నితీశ్ రాజ్యసభకు వెళ్లడంతో ముఖ్యమంత్రి రేసులో సమ్రాట్ చౌధరీ పేరు ప్రముఖంగా ప్రచారంలోకి వచ్చింది. మంగళవారం జరిగిన బీజేపీ శాసనసభా పక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం విజయ్‌కుమార్ సిన్హా , బీజేపీ సీనియర్ నేత మంగళ్‌పాండే తదితరులు సమ్రాట్ చౌధరీ పేరును ప్రతిపాదించడంతో పార్టీ ఎమ్మెల్యేలు ఆయనను పార్టీ శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. బుధవారం లోక్‌భవన్‌లో చౌధరీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ప్రముఖ ఓబీసీ నేత అయిన సమ్రాట్ చౌధరీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. బీహార్ ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తొలి బీజేపీ నేతగా ఆయన నిలువనున్నారు. 1990లో ఆర్జేడీలో తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆయన.. అనంతరం జేడీయూలో చేరారు. 2017లో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు.

# ఎపి పోలీస్ శాఖ కీలక నిర్ణయం

**తొలి అక్షరం/అమరావతి,ఏప్రిల్ 14:** పండగలకు, పబ్బాలకు కుటుంబాలతో గడపలేక తీవ్ర ఒత్తిడితో పనిచేసే పోలీసు సిబ్బందికి ఊరటనిచ్చేలా ఎపి డిజిపి కార్యాలయం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పుట్టినరోజు, పెళ్లి వేడుకలు వంటి ప్రత్యేక సెలవులను మంజూరు చేయాలని డిజిపి కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు అన్ని ర్యాంకుల వారికి ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేస్తూ ,. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా అన్ని జిల్లాల ఎస్పీలకు, పోలీస్ విభాగాల అధిపతులకు ఆదేశాలు పంపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే తప్ప, సిబ్బంది కోరిన వెంటనే ఈ ప్రత్యేక సెలవును మంజూరు చేయాలని ఆయన స్పష్టంగా సూచించారు. ఈ విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని, సెలవు మంజూరు చేయ డం తప్పనిసరి అని ఆదేశాల్లో పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు తమ కుటుంబ సభ్యులతో గడిపే సమయం చాలా తక్కువగా ఉంటుంది. వారి జీవితంలో ముఖ్యమైన ఈ రెండు రోజుల్లోనైనా కుటుంబంతో సంతోషంగా గడిపేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రత్యేక సెలవుల ద్వారా సిబ్బంది మానసికంగా ఉల్లాసం పొంది, విధుల్లో మరింత ఉత్సాహంగా పాల్గొంటారని ఉన్నతాధికారులు ఆశిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా. మరోవైపు పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ ప్రతిపాదనలకు సంబంధించి ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఇప్పటివరకు కొనసాగుతున్న ఫిజికల్ (మాన్యువల్) పద్ధతిలో పెన్షన్ ప్రతిపాదనలను సమర్పించేందుకు 30వ తేదీ వరకు మాత్రమే అవకాశం కల్పించారు. మే 1వ తేదీ నుంచి రిటైర్డ్ ఉద్యోగులు తప్పనిసరిగా 'నిధి' పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే తమ దరఖాస్తులను సమర్పించాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూశ్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# నేడు ఎపి ఇంటర్ ఫలితాలు విడుదల

**తొలి అక్షరం/అమరావతి,ఏప్రిల్ 14:** ఏపీలో ఇంటర్ ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలను బుధవారం ఉదయం 10.31గంటలకు విడుదల కానున్నాయి. ఈ విషయాన్ని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఫలితాలను వెబ్‌సైట్లలోనూ పొందొచ్చు. అలాగే, మనమిత్ర ద్వారా వాట్సప్‌లోనూ (9552300009) ఈ ఫలితాలు పొందొచ్చని మంత్రి పేర్కొన్నారు. ఏపీలో ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభమైన ఇంటర్ పబ్లిక్ పరీక్షలు మార్చి 23 వరకు జరిగిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ప్రథమ సంవత్సరంలో తీసుకొచ్చిన సంస్కరణల కారణంగా పరీక్షల నిర్వహణకు నెల సమయం పట్టింది. దీంతో మూల్యాంకనం పూర్తి కావడంలో కొంత ఆలస్యమైనప్పటికీ అనుకున్న సమయానికన్నా ముందే ఫలితాలను విడుదలకు సిద్ధం చేయడం విశేషం. ఏపీ ఇంటర్ ఫలితాలతో పాటు దీనికి సంబంధించిన అప్‌డేట్స్‌ను వెబ్‌సైట్ ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు.

# పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. అమెరికా-ఇరాన్‌ల మధ్య శాంతి చర్చలు విఫలమైన వేళ అగ్రనేతల సంభాషణ ప్రాధాన్యం సంతరించుకుంది. మిత్రుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారంలో సాధించిన గణనీయ పురోగతిని సమీక్షించాం. అన్ని రంగాల్లో సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం. పశ్చిమాసియాలో పరిస్థితులపైనా చర్చించాం. హర్మూజ్‌ను తెరవడం, సురక్షితంగా ఉం చాల్సిన అవసరం ఎంతైనా ఉందని మోదీ పేర్కొన్నారు. ఈ పరిణామాలపై భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ స్పందించారు. ఇద్దరి నేతల మధ్య సంభాషణ సానుకూలంగా సాగింద న్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న పరిణామాలను ప్రధాని మోదీకి ట్రంప్ వివరించారని తెలిపారు.

# నిధుల దుర్వినియోగంపై కలెక్టర్ సీరియస్

- ముగ్గురు పంచాయితీ కార్యదర్శుల సస్పెన్షన్

**తొలి అక్షరం/నాగర్‌కర్నూల్,ఏప్రిల్ 14:** నాగర్ కర్నూల్ జిల్లాలో ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సస్పెండ్ చేశారు. ప్రభుత్వం జారీ చేసిన 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లు, ఈ-గ్రామ్ స్వరాజ్ పోర్టల్ మార్గదర్శకాలను పాటించకుండా నిధుల దుర్వినియోగానికి పాల్పడుతూ, విధి నిర్వహణలో తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శించి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వంగూరు మండలం పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎ పంచాయతీ కార్యదర్శి పి.కిషన్, కొల్లాపూర్ మండలం పరిధిలోని సింగోటం గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎఎఎ పంచాయతీ కార్యదర్శి పి. అర్జునయ్య, అలాగే కొల్లాపూర్ మండలం అంకిరావుపల్లి గ్రామపంచాయతీకి చెందిన గ్రేడ్-ఎఎఎ పంచాయతీ కార్యదర్శి ఆర్. ప్రేమచందలను విధుల నుండి సస్పెండ్ సస్పెండ్ చేశారు. అదేవిధంగా పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించిన కారణంగా వంగూరు, కొల్లాపూర్ మండలాల పంచాయతీ అధికారులకు షోకాస్ నోటిసులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# అంబేద్కర్ బాటలో పయనిద్దాం

● ఎన్ బీబీజేఆర్పీఎస్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు
● ఘనంగా బాబాసాహెబ్ 135వ జయంతి ఉత్సవాలు ● బేడ బుడగ జంగాల రిజర్వేషన్ల సాధనే లక్ష్యం





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో-తొర్రూర్ ప్రతినిధి(సాంబ పస్తం),ఏప్రిల్14:** భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక విప్లవకారుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని నేషనల్ బేడ బుడగ జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సంఘం కార్యాలయంలో వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. సంఘం ప్రతినిధులు అంబేద్కర్ 'జై భీమ్' నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం సైదులు మాట్లాడుతూ... అణగారిన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని సైదులు అన్నారు. అంబేద్కర్ చూపిన బాటలో నడిచినప్పుడే బడుగు బలహీన వర్గాలకు రాజకీయ, ఆర్థిక సమానత్వం సిద్ధిస్తుందని పేర్కొన్నారు. బేడ బుడగ జంగం కులస్థులకు రాజ్యాంగబద్ధంగా దక్కాల్సిన ఎస్సీ రిజర్వేషన్ల అమలు కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వాలు కేవలం హామీలతో సరిపెట్టకుండా ఆచరణలో తమ కులానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దళితులు,గిరిజనులు, వెనుకబడిన తరగతులు ఐక్యంగా ఉండి తమ హక్కులను కాపాడుకోవాలని, అందుకోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే మనకు శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ బేడ బుడగ జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం కార్యకర్తలు నేషనల్ ఉపాధ్యక్షుడు కిన్నెర చిన్న గురవయ్య, నేషనల్ జనరల్ సెక్రటరీ పత్తి లక్ష్మణ్,నేషనల్ కన్వీనర్ పేర్ల ముత్తయ్య,తెలంగాణ స్టేట్ ఉపాధ్యక్షుడు అల్లం అర్జున్ రాజు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తూర్పాటి బిక్షం, తెలంగాణ రాష్ట్ర యూత్ అధ్యక్షుడు పస్తం లక్ష్మణ్, తెలంగాణ స్టేట్ ప్రచార కమిటీ నెంబర్ పేర్ల కుమార్, మహబూబాద్ జిల్లా కార్యదర్శి తుర్పాటి యాకయ్య, వరంగల్ ఉమ్మడి జిల్లా సలహాదారుడు కొండపల్లి నాగమల్లు,మహారాష్ట్ర నాసిక్ జిల్లా అధ్యక్షుడు తూర్పాటి శ్రీను, మహారాష్ట్ర పూణే జిల్లా యూత్ అధ్యక్షుడు టేకి సమ్మయ్య, తొర్రూర్ మండల కమిటీ నెంబర్ నర్కుటి వెంకన్న,మహబూబాద్ జిల్లా సెక్రటరీ సిరిగిరి లక్ష్మణ్,తొర్రూర్ డివిజన్ కమిటీ నెంబర్ నర్కుటి మద్దయ్య, తొర్రూర్ కుల పెద్దమనిషి తూర్పాటి వెంకటేశ్వర్లు,తొలి అక్షరం దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్ పస్తం సాంబ, నర్కుటి సాయి ప్రకాష్,భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

● తొర్రూర్ తాసిల్దార్ జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో...



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలను మంగళవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొర్రూర్ తహశీల్దార్ జి. శ్రీనివాస్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశానికి అంబేద్కర్ అందించిన రాజ్యాంగం మరియు సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, జీపీఓలు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు.

# సామాజిక సమానత్వమే అంబేద్కర్ ఆశయం

● అణగారిన వర్గాల ఆశాజ్యోతి డా.బి.ఆర్. అంబేద్కర్
● రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టియూఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి







**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), ఏప్రిల్14:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అణగారిన వర్గాల గొంతుక అని, ఆయన కేవలం ఒక కులానికో, వర్గానికో పరిమితమైన నాయకుడు కాదని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,టియూఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి కొనియాడారు. మంగళవారం బడంగ్‌పేట పరిధిలోని జిల్లెల్ గూడ,అంబేద్కర్ నగర్, కమలానగర్,బాలాపూర్ ప్రాంతాల్లో నిర్వహించిన అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చల్లా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ.. సమస్త మానవాళి సమానత్వం కోసం పోరాడిన విశ్వమానవుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో ఆయన పోషించిన పాత్ర అద్వితీయమని, అపారమైన మేధస్సుతో కుల నిర్మూలనకు ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ముఖ్యంగా దళితులు,మహిళల హక్కుల కోసం రాజ్యాంగంలో ప్రత్యేక రక్షణలు కల్పించి, అణగారిన వర్గాల అభివృద్ధికి బాటలు వేశారని గుర్తుచేశారు. అంటరానితనాన్ని రూపుమాపి, సామాజిక న్యాయం అందించడమే లక్ష్యంగా పనిచేసిన ఆయన ఆశయాలను మనమందరం ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగబద్ధమైన హక్కుల వల్లే నేడు అణగారిన వర్గాలు గౌరవప్రదమైన జీవితాన్ని గడుపుతున్నాయనీ అన్నారు. ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని చల్లా నర్సింహా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కవితా బాల్ రెడ్డి, బైగల్ల బాలమణి,శ్రీశైలం,కర్మంఘాట్ హనుమాన్ దేవాలయ డైరెక్టర్ సంతోష్ కుమార్,వెంకటేష్ గౌడ్, సిద్దాల దశరథ్,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ శ్రీను,శేఖర్ రెడ్డి, పరశురామ్,సైదులు, ఓంకార్,యాదయ్య,బొబ్బిలి కిరణ్, సూరిబాబు,బిక్షపతి, లక్ష్మణ్, పోతురాజు, బాలకృష్ణ,రాజ్ కుమార్,శ్రీకాంత్ యాదవ్,పెద్ద సంఖ్యలో యువనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్


● తొర్రూర్‌లో ఘనంగా 135వ జయంతి వేడుకలు ● రాజకీయంగా ఎదిగినప్పుడే హక్కుల రక్షణ ● ఎన్ బీబీజేఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు,కౌన్సిలర్లు రవి, జంపన్న



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో- తొర్రూర్ ప్రతినిధి(సాంబ పస్తం),ఏప్రిల్14:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ బేడ బుడగ జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు, కౌన్సిలర్లు తుర్పాటి రవి (3వ వార్డు), పేర్ల జంపన్న (4వ వార్డు) లతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం పస్తం సైదులు కౌన్సిలర్లు రవి, జంపన్న మాట్లాడుతూ..సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ పడిన తపన, చేసిన కృషి వెలకట్టలేనివని కొనియాడారు. బేడ బుడగ జంగం కులస్తులందరూ ఐక్యమత్యంతో ముందుకు సాగాలని, అది జాతి అభివృద్ధికి శుభసూచకమని పేర్కొన్నారు. కేవలం సామాజికంగానే కాకుండా, రాజకీయంగా కూడా జాతి ప్రజలు రాణించినప్పుడే మన హక్కులను సమర్థవంతంగా కాపాడుకోగలమని వారు పిలుపునిచ్చారు. **యువతకు స్ఫూర్తి - అంబేద్కర్ ఆశయాలు:** నేడు అన్ని వర్గాలకు సమాన అవకాశాలు లభిస్తున్నాయంటే అది అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలమే అని వారు గుర్తు చేశారు. యువత అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని విద్య, రాజకీయ రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. 8వార్డు మాజీ కౌన్సిలర్ నర్కుటి గజానంద్,నేషనల్ బేడ బుడగ జంగం రిజర్వేషన్ పోరాట సమాఖ్య సంఘం కార్యకర్తలు నేషనల్ ఉపాధ్యక్షుడు కిన్నెర చిన్న గురవయ్య, నేషనల్ జనరల్ సెక్రటరీ పత్తి లక్ష్మణ్,నేషనల్ కన్వీనర్ పేర్ల ముత్తయ్య,తెలంగాణ స్టేట్ ఉపాధ్యక్షుడు అల్లం అర్జున్ రాజు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తూర్పాటి బిక్షం, తెలంగాణ రాష్ట్ర యూత్ అధ్యక్షుడు పస్తం లక్ష్మణ్, తెలంగాణ స్టేట్ ప్రచార కమిటీ నెంబర్ పేర్ల కుమార్, మహబూబాద్ జిల్లా కార్యదర్శి తుర్పాటి యాకయ్య, వరంగల్ ఉమ్మడి జిల్లా సలహాదారుడు కొండపల్లి నాగమల్లు,మహారాష్ట్ర నాసిక్ జిల్లా అధ్యక్షుడు తూర్పాటి శ్రీను, మహారాష్ట్ర పూణే జిల్లా యూత్ అధ్యక్షుడు టేకి సమ్మయ్య, తొర్రూ ర్ మండల కమిటీ నెంబర్ నర్కుటి వెంకన్న, మహబూబాద్ జిల్లా సెక్రటరీ సిరిగిరి లక్ష్మణ్,తొర్రూర్ డివిజన్ కమిటీ నెంబర్ నర్కుటి మద్దయ్య, తొర్రూర్ కుల పెద్దమనిషి తూర్పాటి వెంకటేశ్వర్లు,తొలి అక్షరం దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్ పస్తం సాంబ, నర్కుటి సాయి ప్రకాష్, తూర్పాటి ముఖేష్,గంధం రాజు, కొండపల్లి శ్రీనివాస్,కుల సంఘాల నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

● నివాళులర్పించిన బి.ఆర్.ఎస్ యువ నాయకులు చకిలేల మణిరాజ్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ రూపశిల్పి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్ వద్ద ఉన్న బాబాసాహెబ్ విగ్రహానికి బి.ఆర్.ఎస్ యువ నాయకులు చకిలేల మణిరాజ్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మణిరాజ్ మాట్లాడుతూ.. భారతదేశ ప్రజలకు సమానత్వం, స్వాతంత్ర్యం, న్యాయం వంటి గొప్ప విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. బలహీన వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప దార్శనికుడు ఆయని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారా చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు అవకాశం కల్పించడం వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ, ప్రతి ఒక్కరూ సమాజంలో సమానత్వం కోసం, విద్యాభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం తొర్రూర్ పట్టణ ప్రజలందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రభుత్వం కృషి: టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 14:** రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధనకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు. హ్యూమన్ రైట్స్ ఫర్ సోషల్ జస్టిస్ వ్యవస్థాపకులు మంగళపల్లి హుస్సేన్ ఆధ్వర్యంలో మంగళవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఝాన్సీ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయా రంగాల్లో కృషిచేసిన పలువురికి హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో పురస్కారాలు ప్రధానం చేశారు. హుస్సేన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ తో కలిసి ఝాన్సీ రెడ్డి మాట్లాడారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆయన రాజ్యాంగ స్ఫూర్తితోనే ప్రజా ప్రభుత్వం నడుస్తోందని స్పష్టం చేశారు. దళితులు, అణగారిన వర్గాల అభివృద్ధి, విద్య, ఉద్యోగ అవకాశాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణలో పాలన సాగుతోందని,ఇది దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడే ప్రభుత్వం అని పేర్కొన్నారు. విద్య ఒక్కటే పేదల బతుకులను మారుస్తుందని అంబేద్కర్ చెప్పిన మాటలను అనుసరిస్తూ ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. దళిత, ఆదివాసీ విద్యార్థుల కోసం మెస్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచినట్లు వివరించారు. దళిత వర్గానికి చెందిన వ్యక్తికి డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రిగా అవకాశం కల్పించడం ద్వారా, సామాజిక సమానత్వానికి ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని,ఆ దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. హ్యూమన్ రైట్స్ ఫర్ సోషల్ జస్టిస్ సేవలు ప్రశంసనీయమని, హక్కుల కోసం సంస్థ పనిచేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు గొల్లపెల్లి మహేష్. అశోక్ గౌడ్, డివిజన్ కమిటీ సభ్యులు కుమ్మరి రామ్మూర్తి, డివిజన్ ప్రెసిడెంట్ పల్లెర్ల రమేష్,మండల ప్రెసిడెంట్ ఉమేష్,సతీష్,కుంభం మహేష్ గౌడ్,శ్రీనివాస్,మహంకాళి మల్లేష్, పాల్గొన్నారు.



# ఆర్టిజన్,అన్ మ్యాన్డ్ కార్మికులను తక్షణమే రెగ్యులర్ చేయాలి

- ఏడో రోజుకు చేరిన విద్యుత్ కార్మికుల సమ్మె
- రెగ్యులర్ ఉద్యోగుల మద్దతు కోరిన జాక్ చైర్మన్ పసుపులేటి మధు
- తొర్రూర్ డివిజన్ జాక్ చైర్మన్ పసుపులేటి మధు

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో-తొర్రూర్ ప్రతినిధి(సొంబ పస్తం),ఏప్రిల్14:** విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఆర్టిజన్,అన్ మ్యాన్డ్ కార్మికులందరినీ తక్షణమే పూర్తిస్థాయిలో రెగ్యులర్ చేయాలని తొర్రూర్ డివిజన్ జాక్ చైర్మన్ పసుపులేటి మధు డిమాండ్ చేశారు.తొర్రూర్ డివిజన్ కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 7వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ...కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జరుగుతున్న ఈ పోరాటంలో రెగ్యులర్ ఉద్యోగులు కూడా భాగస్వాములు కావాలని రెండు చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు.యాజమాన్యం ఇచ్చే షోకాజ్ నోటీసులకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.రాష్ట్ర నాయకత్వం అన్ని ట్రేడ్ యూనియన్లతో చర్చలు జరుపుతోందని భరోసా ఇచ్చారు.ఈ నెల 17వ తేదీన లేబర్ కమిషనర్‌తో కీలక చర్చలు ఉన్నాయని ఈ సమయంలో ఇచ్చే ఎలాంటి నోటీసులైనా చెల్లవని స్పష్టం చేశారు.**ప్రధాన డిమాండ్లు: విద్యార్హత ఆధారంగా కన్వర్షన్:** ఆర్టిజన్ కార్మికులకు వారి చదువుకు తగ్గట్లుగా ఉద్యోగ మార్పిడి చేపట్టాలి. **కనీస వేతనం:** అన్ మ్యాన్డ్ కార్మికులను రెగ్యులర్ పోస్టుల్లోకి తీసుకొని, గౌరవప్రదమైన కనీస వేతనం అందించాలి. **కారుణ్య నియామకాలు:** విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి. **పీసీ రేట్ కార్మికుల రెగ్యులరైజేషన్:** మిగిలిపోయిన పీసీ రేట్ కార్మికులందరినీ వెంటనే రెగ్యులర్ చేసి, జీవో నెంబర్ 11 ప్రకారం వేతనాలు చెల్లించాలి. **ఏకీకృత నిబంధనలు:** విద్యుత్ సంస్థలో పాత ఏపీఎస్ఈబి రూల్స్ (ఒకే రూల్ వ్యవస్థ) అమలు చేయాలి. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్ మచ్చ సతీష్, డివిజన్ కన్వీనర్ బంధారపు శ్రీను, కో-చైర్మన్ నాగరాజు, కో-కన్వీనర్లు రమేష్, ఖాజాబీ, నాయకులు సునీల్ కుమార్,చంద్రప్రకాష్, జ్యోతి, సుభాష్, ఖాజాపాషా, బిక్కు, సందీప్, రవికాంత్, ప్రశాంత్, నారాయణ, రవి, నవీన్, సురేష్, పాషా, శ్రీధర్ బాబు, వీరన్న, జయపాల్‌తో పాటు పెద్ద సంఖ్యలో ఆర్టిజన్, అన్ మ్యాన్డ్ కార్మికులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి ఉత్సవంలో పాల్గొన్న నాతి పరశురాములు గౌడ్



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 14:** రామన్నపేట మండలం కుంకుడు పాముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నాతి పరశురాములు గౌడ్‌ఫిల్మ్ నగర్ సర్కిల్ లోని నేడు ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత డా బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆ మహనీయుడుని స్మరించుకుంటూ ఖైరతాబాద్ శాసనసభ సభ్యులు దానం నాగేందర్ తో కలసి పాల్గొని పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.వారితో పాటు తెలంగాణ రాష్ట్ర విద్యార్థి ఉద్యమ నాయకులు కందుకూరి నాగరాజు,గొల్ల అవినాష్, చందు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 14:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు జరిగినవి. గ్రామపంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి పూలమాలలు వేసి ఆయన యొక్క చరిత్ర గురించి ప్రజలకు వివరించినారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజల ప్రాణాలు ముఖ్యం ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి బైక్ ప్రయాణం చేయాలని సీట్ బెల్ట్ పెట్టుకున్న తర్వాత కారు ప్రయాణం చేయాలని గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించినారు. అనంతరం అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ ఆశయాలను సాధిస్తామని తెలిపినారు. అంబేద్కర్ యొక్క గొప్పతనాన్ని గ్రామ ప్రజలతో కలిసి గ్రామంలో ఉన్న ప్రతి వార్డు తిరుగుతూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మిర్యాల లక్ష్మి గ్రామ ఉపసర్పంచ్ ఆవుల శ్రీశైలంయాదవ్ మాజీ వైస్ ఎంపీపీ నాగటి. ఉపేందర్ మాజీ సర్పంచులు గంగుల వెంకటరెడ్డి ఆవుల పద్మ నరసింహ మాజీ ఎంపీటీసీ రామ్ సునీత శివకుమార్ మాజీ ఉపసర్పంచ్ చల్ల అనిత సత్య ప్రకాష్ వార్డు మెంబర్లు పెరుమాండ్ల నవీన్ కట్ట కుమార్ మాజీ వార్డ్ మెంబర్ నోముల. ప్రవీణ్‌నాగటి. మహేష్‌గ్రామ పెద్దలు ఆవుల సత్యనారాయణ నోముల దశరథ చల్లా అంజయ్య ఆవుల నరేందర్ సుర్వి. అశోక్ వడ్డెర. తిరుమలయ్యా నాగటి లక్ష్మణ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు. నాగటి సోమన్న నాగటి లింగస్వామి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి గ్రామ యువకులునోముల విష్ణు నోముల శివముత్యాల శివ నోముల యాదగిరి సుర్వి నవీన్ నోముల స్వామి గ్రామపంచాయతీ సిబ్బంది ముత్యాల సాయిలు నోముల లలిత చిప్పలపల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ చెక్కుల అందజేత




**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 14:** రామన్నపేట మండల కేంద్రంలోని 11 మంది లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేస్తామని నాయకులు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలవాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ జమీరోద్దీన్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అబ్రహం కుమార్, ఉప సర్పంచ్ మోటి రమేష్, నాయకులు జెల్ల వెంకటేష్, గోదాసు పృథ్వీరాజ్, వనం చంద్రశేఖర్, ఎండి నాసర్, ఎండి అక్రమ్, కోట సుధాకర్, కొమ్ము శేఖర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టే సంతోష్ కుమార్, యాదాసు యాదయ్య, నకిరేకంటి సుదర్శన్, ఎండి మహబూబా అలీ, ఎండి రిజ్వాన్, మహమ్మద్ అజ్మత్, గంగాపురం శంకర్, ఎండి అజార్, తదితరులు ఉన్నారు

## పల్లివాడ గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 14:** రామన్నపేట మండలం పలివాడ గ్రామంలోభారత రాజ్యాంగ నిర్మాత, మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పల్లివాడ గ్రామంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు దండిగా పాండు, కంబాలపల్లి మధు అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు గ్రామ పెద్దలు కంకణాల లక్ష్మారెడ్డి , గడ్డం యాదగిరి దండిగా బిక్షమయ్య గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.డాక్టర్ అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం, విద్య ప్రాధాన్యతను చాటి చెప్పిన మహానుభావుడు. ఆయన ఆశయాలను మనం అనుసరించడం మనందరి బాధ్యత.ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలలో అవగాహన పెంపొందిస్తూ, ఆయన చూపిన మార్గంలో నడవాలని ప్రతిజ్ఞ చేశారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాలు




**తొలి అక్షరం/వలిగొండ, ఏప్రిల్, 14:** అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ గారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డా.. భీంరావు అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా అంబేద్కర్ గారి ఆశయాలను సాధించాలని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బంధారపు లింగస్వామి రాచకొండ కిష్టయ్య పాక పుల్లయ్య రావుల పద్మరెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి మందుల లక్ష్మి మండల ఉపాధ్యక్షులు అమరేందర్ నాగరాజు ప్రధాన కార్యదర్శి దయాకర్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు పల్లెర్ల నరసింహ మైసోళ్ల రామ నర్సు మాజీ ఉపసర్పంచ్ మైసోళ్ల మత్స్యగిరి దంతూరి అరుణ్ రాస వెంకటేశం అంబారిష ఎల్లంకి మురళి పాండు దయ్యాల వెంకటేశం హరికృష్ణ కీర్తి వెంకటేశం కాసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## పెద్దవంగరలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/పెద్ద వంగర ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం పెద్దవంగర మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు ఘనంగా నివాళు లర్పించారు. బీజేపీ మండల అధ్యక్షులు కట్టోజు భాస్కరాచారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కట్టోజు భాస్కరాచారి మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచిన గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. నేడు దేశంలో సామాన్యులు సైతం ఉన్నత పదవులను అధిరోహించి, ప్రజాప్రతినిధులుగా అధికారాన్ని అనుభవిస్తున్నారంటే అది కేవలం అంబేద్కర్ గారు కల్పించిన రాజ్యాంగ ఫలమేనని స్పష్టం చేశారు. మన దేశ రాజ్యాంగ స్ఫూర్తిని చూసి ఎన్నో ఇతర దేశాలు సైతం భారత రాజ్యాంగ నిబంధనలను అనుసరిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తూ, ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు తలారి సోమన్న, ఎస్టీ మోర్చా నాయకులు శంకర్, మండల ఉపాధ్యక్షులు ఆనంద్, మండల కార్యదర్శి శ్యామ్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ సాయి ప్రసన్న చారి, సందీప్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 14:**వరంగల్ నెక్కొండ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకుని నెక్కొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించిన, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ మేరు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మన దేశ భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకొని, దేశంలో నివసించే అన్ని వర్గాల ప్రజలకు మేలు కలిగే విధంగా భారతదేశ రాజ్యాంగాన్ని రచించడం జరిగిందన్నారు. 3 సంవత్సరాల పాటు ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, ఎంతోమంది మేధావుల సూచనలను తీసుకొని, భారతదేశ పరిస్థితిలకు అనుగుణంగా, దేశంలో నివసించే అన్ని వర్గాల ప్రజలకు మేలు కలిగే విధంగా, దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, అందరికీ ఆమోదయోగ్యమైన రాజ్యాంగాన్ని రచించడం జరిగిందని అన్నారు. అంబేద్కర్ కి భారత జాతీయ కాంగ్రెస్ ఎప్పుడు అండగా నిలిచిందని, వారి మేధస్సును గుర్తించి వారికి అనేక అవకాశాలు కల్పించి, భారత దేశంలోనే ఒక గొప్ప వ్యక్తిగా నిలబెట్టిందని, రాజ్యాంగ ముసాయిదా కమిటీకి చైర్మన్గా చేసి, రాజ్యాంగం రచించే అవకాశం ఇచ్చిందని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాని కి కాలానుగుణంగా కొన్ని సవరణలు జరిగినప్పటికీ,నేటికీ ఎప్పటికీ భారతదేశానికి రాజ్యాంగం ఒక దిక్సూచిగా పనిచేస్తుందని పేర్కొన్నారు,భారతదేశ రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని, దాన్ని చదవాలని, అనుసరించాలని, దానికి కట్టుబడి ఉండి, భవిష్యత్తులో దేశ అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ దయ్యాల సదానందం, వార్డు సభ్యులు మెరుగు విజయ్, మహమ్మద్ అమీర్, చల్లా విష్ణువర్ధన్ రెడ్డి, ముద్ర బోయిన శ్రీకాంత్,దేవన బోయిన విజేందర్, మౌటం మౌనిక కృష్ణంరాజు, యాట శ్రావణి- వినీత్, కందిక ఉమా- వెంకన్న, పంచాయితీ సిబ్బంది శ్రీలత, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసిన పిట్ట కాల్ బోడు తండా సర్పంచ్ బాదావత్ సూర్య నాయక్




**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని పిట్టకల్ బోర్డు తండా గ్రామపంచాయతీలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులు అర్పించిన. గ్రామ సర్పంచ్ బాదావత్ సూర్య నాయక్, వార్డ్ మెంబర్ బానోతు నెహ్రూ, బానోతు వీరన్న, చిన్న కారోభార్ భీమన్న పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 14:** రామన్నపేట మండలంకుంకుడుపాముల గ్రామంలో సర్పంచ్ గొలుసుల సత్తయ్య యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. బాబాసాహెబ్ సమానత్వం, మహిళల అభ్యున్నతికి చేసిన కృషి చిరస్మరణీయం అన్నారు. గ్రామంలో అంబేద్కర్, శివాజీ విగ్రహాలకి తన వంతు సహకారం ఉంటదని తెలిపారు.ఉపసర్పంచ్ నల్ల మధుసూదన్ రెడ్డి, సెక్రటరీ శిరీష, వార్డు మెంబర్లు బొక్క నార్మదా కరుణకర్ రెడ్డి,పులిగిల్ల పరమేష్, దుప్పెల్లి స్వాతి నరేష్ ,గ్రామ పెద్దలు బొక్క యాది రెడ్డి, బొక్క శ్రవణ్ కుమార్ రెడ్డి,బొక్క శ్రీనివాస్ రెడ్డి,కన్నెబోయిన సైదులు,మిట్టగడుపుల రాములు, పులిగిల్ల జానయ్య, వలిగొండ నర్సయ్య, గడ్డం అప్పయ్య,గడ్డం కిషోర్, పులిగిల్ల సంపత్, పులిగిల్ల వంశీ,గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ ,గ్రామ అంగన్వాడీ టీచర్ విజయ లలిత , గ్రామ ఆశా వర్కర్ వసంత , గ్రామ పంచాయతీ సిబ్బంది ఎల్లయ్య,గ్రామ యువత,గ్రామ ప్రజలు పాల్గొని నివాళులర్పించారు.

## ఇంటర్‌లో రాష్ట్ర 3వ ర్యాంక్ సాధించిన ప్యాట మాధుర్యను అభినందించిన కల్వకుంట్ల కవిత

**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 14:** ఇంటర్మీడియట్ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంక్ సాధించిన ప్యాట మాధుర్యను కల్వకుంట్ల కవిత నేడు తన నివాసానికి ఆహ్వానించి అభినందించారు. ఆమె భవిష్యత్తులో మరింతగా రాణించాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు వరప్రసాద్ యాదవ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీను, ప్రధాన కార్యదర్శి జయ శ్రీకాంత్, పాలమూరు జిల్లా అధ్యక్షులు ప్రకాష్, కోర్ కమిటీ సభ్యుడు చిన్న బాలరాజు, భువనచంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## రంగాపురం గ్రామంలో ఘనంగా అంబేద్కర్ విగ్రహ భూమి పూజ



**తొలి అక్షరం/కొడకండ్ల ఏప్రిల్ 14:** మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని, ఆయన విగ్రహ ప్రతిష్టాపనకు అత్యంత వైభవంగా భూమి పూజ నిర్వహించారు. గ్రామస్తులందరూ ఏకమై అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు శుభ ముహూర్తాన వేద మంత్రోచ్ఛారణల మధ్య భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ప్రత్యేకంగా పాల్గొన్నారు. వారితో పాటు గ్రామ యువత ఉత్సాహంగా పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘాల సీఏలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. వివిధ పార్టీల నాయకులు, అంబేద్కర్ అభిమానులు, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అంబేద్కర్ చూపిన బాటలో నడుస్తూ, సమానత్వమే లక్ష్యంగా గ్రామంలో ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జయంతి వేడుకల వేళ ఈ కార్యక్రమం జరగడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో విగ్రహ ఆవిష్కరణను మరింత ఘనంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు ప్రకటించారు.


## ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/కొడకండ్ల ఏప్రిల్ 14:** మండల పరిధిలోని మొండ్రాయి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గునుగంటి వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకన్న మాట్లాడుతూ.. అణగారిన వర్గాల అభ్యున్నతికి, సామాజిక సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే నేడు ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు లభిస్తున్నాయని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, కులమతాలకు అతీతంగా సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పల్లె పూజిత, ఉప సర్పంచ్ మచ్చ శోభ, వార్డు సభ్యులు పాల్గొన్నారు. విద్యా విభాగం నుండి హై స్కూల్ ఉపాధ్యాయులు నవీన్, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు కిరణ్, వైద్య విభాగం నుండి ఏఎన్ఎం కళ్యాణి, వెటర్నరీ డాక్టర్ గారు మరియు ఇతర గ్రామ స్థాయి అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చెరువు ముందు తండాలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**- నేటి ఆదర్శం అంబేద్కర్ ఆశయాలు: సర్పంచ్ ధారావత్ తుకారాం**



**తొలి అక్షరం/కోడకండ్ల ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు చెరువు ముందు తండా గ్రామ పంచాయతీలో అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ధారావత్ తుకారాం గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తుకారాం మాట్లాడుతూ సమానత్వం, సామాజిక న్యాయం మరియు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషి దేశ చరిత్రలో మరువలేనిదని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన చూపిన బాటలో నడిచి, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను గౌరవిస్తూ, సామాజిక సమగ్రత సాధన కోసం కులమతాలకు అతీతంగా అందరం కట్టుబడి పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజు, రెడ్డి, మహేశ్వరి, రమేష్‌లతో పాటు రిటైర్డ్ సూపరింటెండెంట్ జాటోత్ గోరిసింగ్ నాయక్, వెటర్నరీ డాక్టర్, వీఓఏ , గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రామవరంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**● అంబేద్కర్ ఆశయ సాధనే మన లక్ష్యం: సర్పంచ్ గిరగాని క్రాంతి కుమార్ గౌడ్**



**తొలి అక్షరం/కొడకండ్ల ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను రామవరం గ్రామంలో అత్యంత అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గిరగాని క్రాంతి కుమార్ గౌడ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ క్రాంతి కుమార్ గౌడ్ మాట్లాడుతూ, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, సామాజిక విప్లవకారుడిగా అంబేద్కర్ చేసిన కృషి అపారమని కొనియాడారు. ఆయన పంపిచిన సందేశాలను గుర్తు చేస్తూ.. నీకోసం నీవు జీవిస్తే నీలోనే ఉండిపోతావు.. అదే జనం కోసం జీవిస్తే వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతావు అనే అంబేద్కర్ గారి మాటలు నేటి తరానికి దిక్సూచి అని పేర్కొన్నారు. అంబేద్కర్ గారు కేవలం ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని, దేశంలోని మహిళల సాధికారతకు, సామాజిక న్యాయానికి మరియు సమానత్వానికి పునాదులు వేసిన గొప్ప మేధావి అని కొనియాడారు. రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ, ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉప సర్పంచ్: కర్ణకంటి శ్రీనివాస్,వార్డు సభ్యులు: కర్దూరి శివారెడ్డి, మచ్చ భూపాల్‌మాజీ వార్డు సభ్యులు: బాల్నే మహేందర్,ఫీల్డ్ అసిస్టెంట్: ఎడెల్లి మహేందర్,మాజీ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు: నక్క సారయ్య,కాంగ్రెస్ నాయకులు: సోమశేఖర్, తోట భాస్కర్, కొమ్ము మహేందర్, ముఖ్య నాయకులు,గ్రామ ప్రజలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంద్రపాలనగరంలో ఘనంగా అంబేద్కర్ జయంతి




**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 14:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్బంగా గ్రామపంచాయతి కార్యాలయం లో ఫొటోకి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మెయిన్ రోడ్డు లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమం లో పాల్గొని పూలమాల వేసి నివాళులు అర్పించారు మాలవాడ లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన జయంతి కార్యక్రమాలలో పాల్గొని నివాళులు అర్పించినసర్పంచ్ గర్ధాస్ విక్రమ్‌అనంతరం రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ ఐ నాగరాజు అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొని గ్రామ ప్రజలకు రోడ్డు భద్రత గురించి అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, వార్డ్ మెంబెర్ లు,అంబేద్కర్ ఉత్సవ కమిటీ ల సభ్యులు, పంచాయతీ సెక్రటరీ రసూల్, అమినోద్దిన్, నర్సింహా వివిధ పార్టీ ల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వివక్షపై సమరం చేసిన మహామేధావి అంబేద్కర్: శ్యామల నాగరాజు వంశరాజ్



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 14:** నేడు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి. అంటరానితనం, సామాజిక వివక్ష చీకట్లను చీల్చి, కోట్లాది అణగారిన వర్గాలకు ఆత్మగౌరవ వెలుగులు ప్రసాదించిన మహనీయుడిని యావత్ దేశం స్మరించుకుంటోంది. బాల్యం నుంచే పోరాటం1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని మహూలో జన్మించిన భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్, చిన్ననాటి నుంచే కులవివక్షను ఎదుర్కొన్నారు. బడిలో తరగతి గది బయట కూర్చోబెట్టడం, మంచినీళ్లు ముట్టనివ్వకపోవడం వంటి అవమానాలే ఆయనలో సమసమాజ స్థాపన అనే సంకల్పాన్ని రగిలించాయి. పట్టుదలతో చదివి బొంబాయి, లండన్, అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీలో ఉన్నత విద్యనభ్యసించి, ఆర్థిక శాస్త్రం, న్యాయశాస్త్రంలో డాక్టరేట్లు పొందిన అరుదైన మేధావి అయ్యారు. రాజ్యాంగ శిల్పిస్వాతంత్ర్యం అనంతరం భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అంబేద్కర్, కేవలం 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల్లో ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించారు. 'స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం' అనే పునాదులపై దేశానికి దిశానిర్దేశం చేశారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు ఆయన దార్శనికతకు నిదర్శనం. సామాజిక సంస్కర్త 'చదువుకోండి, పోరాడండి, సంఘటితం అవ్వండి' అని నినదించిన అంబేద్కర్, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడారు. మహద్ చెరువు సత్యాగ్రహం, కాలారామ్ ఆలయ ప్రవేశ ఉద్యమంతో అంటరానితనంపై నేరుగా సమరం ప్రకటించారు. హిందూ కోడ్ బిల్లు ద్వారా మహిళలకు ఆస్తి హక్కు, విడాకుల హక్కు కల్పించాలని పట్టుబట్టారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు వెనుక ఆయన రాసిన 'ది ప్రాబ్లమ్ ఆఫ్ ది రూపీ' గ్రంథం ఉందని ఆర్థికవేత్తలు చెబుతారు. బౌద్ధం స్వీకరణ1956 అక్టోబర్ 14న నాగ్‌పూర్‌లో లక్షలాది అనుచరులతో కలిసి బౌద్ధ మతాన్ని స్వీకరించి, 'కులం లేని సమాజం' కోసం తన చివరి ఘట్టాన్ని లిఖించారు. 'నవయాన బౌద్ధం' ద్వారా శాస్త్రీయ దృక్పథం, నైతిక విలువలు కలిగిన సమాజాన్ని ఆకాంక్షించారు. నేటికీ స్ఫూర్తి1956 డిసెంబర్ 6న కన్నుమూసినా, అంబేద్కర్ ఆశయాలు నేటికీ సజీవంగా ఉన్నాయి. గ్రామాల్లో జరుగుతున్న వివక్ష నుంచి పార్లమెంటులో జరిగే చర్చల వరకు అంబేద్కర్ పేరు ప్రతిధ్వనిస్తూనే ఉంది. ఆయన రాసిన రాజ్యాంగమే దేశంలోని ప్రతి పౌరుడి హక్కులకు రక్షణ కవచంగా నిలుస్తోంది. అంబేద్కర్ జయంతి కేవలం ఒక మహనీయుడి పుట్టినరోజు కాదు, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పునరంకితం అయ్యే రోజు. విశ్లేషణ:శ్యామల నాగరాజు వంశరాజ్, .9948629113

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 14:** భారతీయ జనతా పార్టీ రామన్నపేట మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి అధ్యక్షతన భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డా॥ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇన్చార్జి నకిరేగంటి మొగులయ్య మండల ఇన్చార్జి కొరివి శంకర్ పాల్గొని వారు మాట్లాడుతూసమాజంలో అసమానతలను తొలగించి, సకల జనులకు సమన్యాయం చేకూర్చాలన్న బాబాసాహెబ్ ఆశయాలను నిజం చేస్తూ.. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' స్ఫూర్తితో ముందుకు సాగుతోంది. సామాజిక సాధికారత దిశగా మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చారిత్రక అడుగులే ఆ మహనీయునికి మనం అర్పించే నిజమైన నివాళి అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మనం అంజయ్య జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ గౌడ్ సీనియర్ నాయకులు కట్ట యాదయ్య గోపవరం ధర్మరాజు మద్దెలపూరి ఐలయ్య జిల్లా లక్ష్మీనారాయణ రాపోలు స్వామి బీజేవైఎం జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి సైదులు మండల జనరల్ సెక్రటరీలు బెజ్జంకి శివకుమార్ జంగిలి సత్యనారాయణ ఉపాధ్యక్షులు కంభంపాటి శివరంజని బట్టి రమేష్ కార్యదర్శులు బతక్క నరేష్ బందెల సంజీవ రేపాక లింగస్వామి బిజెపి నాయకులు వావిళ్ళ సంతోష్ ఐలాపురం అశోక్ మచ్చ మహేష్ బోయపల్లి ప్రవీణ్ బతక్క సైదులు వీరమల్ల గణేష్ సురవి మల్లేష్ బొడ్డుపల్లి సైదులు సిల్వర్ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆపదలో అండగా ' సమ్మి గౌడ్ ఫౌండేషన్': గాయపడిన రిపోర్టర్‌కు ఆర్థిక సహాయం!

**● వార్త చూసి చలించిన అధినేత.. తక్షణమే ఆర్థిక సాయం అందజేత**



**తొలి అక్షరం/ఇనుగుర్తి ఏప్రిల్ 14:** సమాజంలో ఏ కష్టం వచ్చినా తన గళాన్ని వినిపిస్తూ, ప్రజల పక్షాన నిలిచే జర్నలిస్టుకు ఒక ప్రమాదం ఎదురైతే.. నేనున్నానంటూ ముందుకొచ్చింది సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే పరమావధిగా భావించే ఈ ఫౌండేషన్, తాజాగా ప్రమాదానికి గురైన ఒక విలేకరి పట్ల చూపిన ఉదారత మానవత్వానికి మచ్చుతునకగా నిలిచింది. **చలించిన మనసు.. తక్షణ పరామర్శ** తెలుగు వార్త హెచ్‌డీ ఛానల్ రిపోర్టర్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారన్న వార్త తెలుసుకున్న వెంటనే సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత లిసమ్మయ్య గౌడ్‌లి స్పందించారు. సామాజిక మాధ్యమాల్లో ఆ రిపోర్టర్ గాయపడిన ఫోటోలను చూసి ఆయన తీవ్రంగా కలత చెందారు. క్షణం కూడా ఆలస్యం చేయకుండా బాధితుడికి ఫోన్ చేసి, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విలేకరికి మానసిక ధైర్యాన్ని అందించారు. **అండగా నిలిచిన ఆర్థిక సాయం** చికిత్సకు అవసరమైన ఆర్థిక వెసులుబాటు కల్పించేందుకు సమ్మయ్య గౌడ్ తక్షణమే తన ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. "ప్రజల గొంతుకగా నిలిచే మీడియా ప్రతినిధులు క్షేమంగా ఉన్నప్పుడే సమాజానికి మేలు జరుగుతుంది" అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఆపదలో ఉన్న వ్యక్తి ఫోటో చూసి స్పందించడమే కాకుండా, చేతనైన సాయం చేసి తన పెద్ద మనసును చాటుకున్నారు. **వెల్లువెత్తుతున్న ప్రశంసలు** సమ్మి గౌడ్ ఫౌండేషన్ చేసిన ఈ సాయం పట్ల జర్నలిస్టు లోకం హర్షం వ్యక్తం చేస్తోంది. ఆపద సమయాల్లో కులమతాలకు, పార్టీలకు అతీతంగా స్పందిస్తూ.. ఆదర్శంగా నిలుస్తున్న సమ్మయ్య గౌడ్ సేవా గుణాన్ని స్థానికులు వేనోళ్ల కొనియాడుతున్నారు. ఆయన చేసిన ఈ సాయం కేవలం ఒక వ్యక్తికి చేసిన సాయం కాదని, జర్నలిజం పట్ల ఆయనకు ఉన్న గౌరవానికి నిదర్శనమని పలువురు ప్రశంసిస్తున్నారు.

## పాకాలలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు


**● అంబేద్కర్ ఆశయ సాధనే యువత లక్ష్యం కావాలి: టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ రాజేందర్ రెడ్డి**





**తొలి అక్షరం/కోడకండ్ల ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను కొడకండ్ల మండలం పాకాల గ్రామంలో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు: సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, న్యాయం, స్వేచ్ఛ మరియు సమానత్వం ప్రాతిపదికన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. చదువుకో, సంఘటించు, పోరాడు అన్న బాబాసాహెబ్ నినాదాన్ని స్మరిస్తూ.. విద్య ద్వారా మాత్రమే సామాజిక మార్పు సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు అని, నేటి యువత సామాజిక చైతన్యంతో ముందుకు సాగాలని, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధారవత్ సురేష్ నాయక్, స్థానిక సర్పంచ్ తోడి అనూష యుగేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరేందర్ రెడ్డి, సర్పంచ్ దూలం మమత సతీష్, పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్, ఏఎంసీ వైస్ చైర్మన్ సాయి కృష్ణ, గునిగంటి వెంకన్న, మురారి శెట్టి అంజయ్య, అందే యాకయ్య, నరేశ్, బానోతు యాకూబ్ నాయక్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామన్నగూడెంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు




**తొలి అక్షరం/కొడకండ్ల ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత, నవభారత భాగ్యవిధాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు రామన్నగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి గ్రామ సర్పంచ్ కునుసోత్ యాకూబ్ నాయక్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. బాబాసాహెబ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన చూపిన బాటలో నడుస్తూ గ్రామాభివృద్ధికి తోడ్పడతామని ప్రజాప్రతినిధులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. కులమతాలకు అతీతంగా అందరూ ఐక్యంగా ఉండి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్‌కు నివాళులు అర్పించారు.

# నెక్కొండలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకుని నెక్కొండ మండల కేంద్రంలో నక్షత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, అంబేద్కర్ గారు కేవలం ఒక వర్గానికి మాత్రమే పరిమితం కాదని, కులమతాలకు అతీతంగా దేశంలోని ప్రతి పౌరుడి హక్కుల కోసం పోరాడిన మహనీయుడని కొనియాడారు. ముఖ్యంగా:అన్ని వర్గాల ( బీసీ, ఓసి) మహిళలకు ఆస్తి హక్కు, సమాన గౌరవం కల్పించిన 'హిందూ కోడ్ బిల్లు' ఆయన కృషేనని తెలిపారు.ఉద్యోగులందరికీ 8 గంటల పని దినం, కనీస వేతనం వంటి హక్కులను కల్పించిన కార్మిక పక్షపాతి అని స్మరించుకున్నారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 340 ద్వారా బీసీ ( బిసి) వర్గాల అభివృద్ధికి బలమైన పునాది వేసిన విషయాన్ని గుర్తుచేశారు.దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన రిజర్వ్ బ్యాంక్ (ఆర్బిఐ) ఏర్పాటు వెనుక ఆయన మేధస్సు ఉందని పేర్కొన్నారు. నక్షత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు, అక్షిత న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ నర్సంపేట సింగం అరుణ్, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, నక్షత్ర యూత్ అసోసియేషన్ కోశాధికారి బూరుగు నరేష్, ప్రజా జ్యోతి పత్రిక విలేఖరి బోల్ల రంజిత్ యాదవ్, ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్, సహాయ కార్యదర్శి మంచినీళ్ళ రణధీర్, సలహాదారులు ఈదునూరి హరీష్, కార్యవర్గ సభ్యులు బాల్య ప్రశాంత్ యాదవ్, మోతే విక్కీ మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.ఆయన ఆశయాలను గౌరవిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములవుతామని ఈ సందర్భంగా వారు ప్రతిజ్ఞ చేశారు.

# సామాజిక న్యాయమే లక్ష్యంగా అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- కేశంపేట మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 14:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా అందించిన సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే విలువలు సమాజానికి ఎంతో గొప్పవని కేశంపేట మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహనికి తాండ్ర విశాల శ్రవణ్ వినమ్ర నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు లభించే సమాజ నిర్మాణం కోసం మనమంతా పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చూపిన స్ఫూర్తితోనే ముందుకు సాగాలని, ఆయన మార్గం ఎల్లప్పుడూ సమాజానికి దిశానిర్దేశం చేస్తుందని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ,జయంతి పురస్కరించుకొని స్థానిక నెక్కొండ అంబేద్కర్ విగ్రహనికి పూల మాల వేసి నివాళు లు అర్పించిన మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్ నెక్కొండ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్ చౌహన్, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ కోశాధికారి కేవీ సుబ్బారెడ్డికార్యదర్శి కర్ర చెన్న రెడ్డి ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు మాజీ సోసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను చల్లా శ్రీపాల్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ రిటైర్డ్ కరెంట్ ఏ ఈ చల్లా రగోత్తం రెడ్డి కదురు సాంబయ్య జిల్లా కాంగ్రెస్ మెంబెర్ దుడిమెట్ల రాజమౌళి చేరుముందు తండా సర్పంచ్ కునూసూత్ మంగమ్మ –శ్రీనివాస్, మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్ చల్లా పాపి రెడ్డి కిషన్ రెడ్డి బానోత్ శ్రీకాంత్ బానోత్ బాలాజీ మోటం కృష్ణ రాజు పలుసం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# నర్సింహులపేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/నర్సింహులపేట ఏప్రిల్ 14 :** మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా మహానాయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు యువజన సంఘం అధ్యక్షులు ఎర్ర వెంకట్రామ్ నరసయ్య ప్రధాన కార్యదర్శి గుండాల బిక్షం ఆధ్వర్యంలో. తాసిల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మహత్తర విలువలను మన రాజ్యాంగం ద్వారా అందించిన మహనీయుడని ఆయన కొనియాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన మార్గం సమాజానికి ఎల్లప్పుడూ దిశానిర్దేశం చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు.సబ్ ఇన్స్పెక్టర్ మాలోతు సురేష్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అందరికీ సమాన అవకాశాలు కల్పించే సమాజ నిర్మాణం కోసం మనమంతా కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా లు కట్టుబడి పనిచేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జీనుకల రమేష్, అంబేద్కర్ అధ్యక్షులు ఎర్ర వెంకట్రామ్ నర్సయ్య తాసిల్దార్ రమేష్ బాబు ఎస్ఐ మాలోతు సురేష్ డిప్యూటీ తాసిల్దార్ సుధాకర్ నాయక్ ప్రధాన కార్యదర్శి గుండాల బిక్షం సర్పంచ్ పెద్దమాముల యాకయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరోజ్ రాజశేఖర్ఎస్టీ సెల్ అధ్యక్షులు దసురు నాయక్ సోషల్ మీడియా అధ్యక్షులు చిత్ర సతీష్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి మహబూబ్ ఖాన్ ఉప సర్పంచ్ కాసా యాకన్నసంఘశీ నాయకులు బేతమల్ల శంకర్ దూరు శ్రీపాల్ నకరకంటి శివప్రసాద్ కొత్త వెంకట్రాములు కొమిరాఉపేందర్ అల్వాల శ్రీనివాస్ అనిల్ యాదవ్ ఆశ వర్కర్స్ జ్యోతి వెంకటలక్ష్మి పాల్గొన్నారు

# అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళ్లులు

- అపర మేధాశక్తి సంపన్నుడు డా,బి.ఆర్ అంబేద్కర్
- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి



**తొలిఅక్షరం/నర్సంపేట ఏప్రిల్ 14:** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో భారత రాజ్యంగా నిర్మాత డా బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయున్ని స్మరించుకుంటూ, పూలమాల వేసి ఘన నివాళ్లులు అర్పించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..భారత రాజ్యంగా రూపకర్త,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్, ఈ సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఒకటే అని,కులాల అసమానతలు లేకుండా అందరికీ న్యాయం జరిగేలా రాజ్యాంగాన్ని రూపొందించారు,ఇలాంటి మహనీయున్ని భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ జయంతిని, ఆయన ఆశయాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి నరేంద్ర మోదీ ప్రత్యేక కృషి చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అంబేద్కర్ జ్ఞాపకార్థంగా 5 ప్రదేశాలను అభివృద్ధి చేసి,ఆ 5 ప్రదేశాలను అంబేద్కర్ పంచ తీర్థాలుగా నామకరణము చేశారు అంబేద్కర్ జన్మస్థలాన్ని భీమ్ జన్మభూమిగా ఆయన బౌద్ధ మతాన్ని స్వీకరించిన ప్రదేశాన్ని దీక్ష భూమిగా ఆయన చివరి శ్వాస విడిచిన ప్రదేశాన్ని మహా పరినిర్వాణ స్థలంగా ఆయన అంత్యక్రియలు జరిగిన ప్రదేశాన్ని చైత్య భూమిగా తను లండన్ లో చదువుకునేటప్పుడు నివసించిన ఇల్లు ను లండన్ హౌస్ గా నామకరణం చేసిన ఘనత భారతీయ జనతా పార్టీది.బీజేపీ ప్రభుత్వం ద్వారా డాక్టర్ అంబేద్కర్ కి అత్యున్నత భారతరత్న పురస్కారాన్ని ప్రధానం చేసిందని, భారతదేశపు సామాజిక నిర్మాణాన్ని అద్వితీయ పాత్రను పోషించిన అత్యున్నత పురస్కారమిచ్చిగౌరవించుకుంది,అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి ముందుకు సాగుతున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఫ్లోర్ లీడర్ జూలూరు రాజా రాణి,నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికారా ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, నియోజకవర్గ యువ మోర్చా నాయకులు జూలూరు మనీష్ గౌడ్, సీనియర్ శీలం సత్యనారాయణ, దుగ్యాల సమ్మయ్య, పోనుగోడు రవీంద్ర చారి, గోలి యుగేందర్,మాజీ ఎంపీటీసీ భాష బోయిన రాజు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకీస విగ్నేష్ గౌడ్, రూరల్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాము,పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, పురాణి రమేష్,కార్యదర్శులు సామల ప్రవీణ్, మాస్ శివ, అశోక్, ఎస్టీ మోర్చా నాయకులు బానోత్ రాజేందర్ , శోభన్, యువమోర్చా నాయకులు తప్పేట్ల సతీష్, అబ్బరబోయిన రాజు, చిలువేరు అన్వేష్, సామల సాయి,పట్టణ కమిటీ సభ్యులు,సీనియర్ నాయకులు,ముఖ్య నాయకులు,వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూల గూడలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**రాజ్యాంగ ఫలాలు అందరికీ దక్కాలి: గ్రామ సర్పంచి జెట్ట లావణ్య రమేష్**

**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 14:** నందిగామ మండలం మోత్కూల గూడ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. మంగళవారం గ్రామ సర్పంచి జెట్ట లావణ్య రమేష్‌తో పాటు గ్రామ పెద్దలు అందరూ కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ, అంబేద్కర్ ఏ కులానికీ, వర్గానికీ చెందినవారు కాదని, దేశంలోని అణగారిన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు. రాజ్యాంగం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సమాన హక్కులు కల్పించిన మహనీయుడు ఆయనేనని తెలిపారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 వల్లే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందని గుర్తు చేశారు.సామాన్య పౌరుడికి ఓటు హక్కు కల్పించడం ద్వారా వెనుకబడిన వర్గాల వారు చట్టసభల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారని సర్పంచి పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రదీప్, ఉపసర్పంచ్ వనరాసి నరసింహులు, మాజీ సర్పంచ్ ఎల్లమ్మ నరసింహులు, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/దంతాలపల్లి ఏప్రిల్ 14:** రామవరం చెరువులో ఉపాధి హామీ పని వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రామవరం సర్పంచ్ దుబ్బ తండ సర్పంచ్ అంబేద్కర్ గారి సేవలు భారతదేశానికి స్వాసత మార్గదర్శకమని పేర్కొన్నారు ఈ సందర్భంగా సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులచే, 3కే 5కే రన్



**తొలి అక్షరం/వలిగొండ, ఏప్రిల్ 14:** మంగళవారం తెల్లవారుజామున, స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్, వలిగొండ మండలం పొద్దుటూరు గ్రామవాసి ఎఱ కిషన్, అలాగే ఉస్మానియా యూనివర్సిటీ వలిగొండ మండల పరిధి విద్యార్థు లు, ఉపాధ్యాయులు, స్థానిక యువత ఉత్సాహంగా, 3కే 5కే రన్‌లో ఉత్సాహంగా పాల్గొని అంబేద్కర్ జయంతి రోజున ఇలాంటి కార్యక్రమం చేయడం, ఎంతో సంతోషంగా ఉందని సీఐ, దుబ్బ కిషన్ మాట్లాడారు, ఈ కార్యక్రమంలో, కట్ట శేఖర్, దంతూరి నరసింహ, డాక్టర్ రాస వెంకట్, ఎండి సలీం పాషా, ఉక్కుర్తి లక్ష్మణ్,అన్నియువజనసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పార్థివదేహాన్ని పూలమాల వేసి నివాళులు అర్పించిన చెరువు ముందరి తండ గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ - శ్రీను



**తొలి అక్షరం/చెన్నారావుపేట ఏప్రిల్ 14:** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం తోపనగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో బానోతు కిరమ్మ ఆనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి పార్థివదేహాన్ని పూలమాల వేసి నివాళులర్పించిన చెరువు ముందరి తండ గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ – శ్రీను మరియు బోడ రవి, రమ ,రమేష్, శాంతి,ఈర్య, జర్పుల హతిరాం, కవిత ,మోతిరం,అరుణ,బానొతు ఈర్య,సరోజ, విజేందర్, కల్పన, దేవసింగ్, హరిచంద్,గుగులోతు లకన్, భాస్కర్ తదితరులు నివాళులు అర్పించారు.

# పల్లె వెలుగు బస్సు ప్రారంభం

**తొలిఅక్షరం/నర్సింహులపేట, ఏప్రిల్ 14:** మండలంలోని జయపురం గ్రామ వాసుల ఏళ్లనాటి కల సాకారమైంది. గ్రామానికి నూతనంగా కేటాయించిన పల్లె వెలుగు ఆర్టీసీ బస్సును గ్రామ సర్పంచ్ నెలకుర్తి రేణుక అశోక్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి, పచ్చజెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. తొర్రూర్ డిపోకు చెందిన ఈ బస్సు కొత్తపల్లి, బొడ్లాడ, కొమ్ములవంచ గ్రామాల మీదుగా జయపురం వరకు నడుస్తుందని అధికారులు తెలిపారు. గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించినందుకు డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆర్టీసీ అధికారులకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చూపిన మార్గమే అభివృద్ధికి పునాది

**బీసీ సేన ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు**

**సమానత్వం కోసం అంబేద్కర్ పోరాటం చిరస్మరణీయం**

**బీసీ సేన జిల్లా అధ్యక్షుడు సదర్ శీను**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 14:** ఫరూఖ్‌నగర్ ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు వరప్రసాద్ , బీసీ సేన జిల్లా అధ్యక్షుడు సదర్ శీను, షాద్నగర్ నియోజకవర్గం జయ శ్రీకాంత్, మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు ప్రకాష్, చేన్న బాలరాజ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, రెండు నిమిషాల మౌనం పాటించి ఆయనకు శ్రద్ధాంజలి అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత దేశానికి చేసిన సేవలు అపారమని కొనియాడారు.భారత రాజ్యాంగాన్ని రూపొందించి ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని తెలిపారు.ఆయన చూపిన మార్గం సమాజాన్ని చీకటి నుంచి వెలుగులోకి తీసుకువచ్చారని పేర్కొన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మూల సూత్రాలను రాజ్యాంగంలో ప్రతిష్ఠించి, ప్రతి ఒక్కరికీ గౌరవప్రదమైన జీవితం గడపడానికి మార్గం సుగమం చేసిన నాయకుడిగా అంబేద్కర్ పాత్ర చిరస్మరణీయమని అన్నారు.అంబేద్కర్ విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, విద్య పొందండి. సంఘటితంగా ఉండండి .పోరాడండి అనే ఆయన సందేశం నేటి యువతకు మార్గదర్శకమని నాయకులు పేర్కొన్నారు.సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తుందని చెప్పారు.కుల వివక్ష, అసమానతలు, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి సమాన సమాజ నిర్మాణానికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ నిలిచిపోతుందని అన్నారు.ఇకపోతే, నేటి పరిస్థితుల్లో కూడా అంబేద్కర్ గారి ఆలోచనలు ఎంతో ప్రాసంగికమని నాయకులు వివరించారు.రాజ్యాంగ హక్కులు ప్రతి ఒక్కరికీ అందేలా ప్రభుత్వాలు కృషి చేయాలని, ప్రజలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.యువత సమాజ నిర్మాణంలో చురుకుగా పాల్గొని,అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.సమానత్వం, న్యాయం, సామాజిక బాధ్యతలను ప్రతి ఒక్కరూ పాటిస్తేనే నిజమైన ప్రజాస్వామ్యం బలపడుతుందని తెలిపారు.అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ సమాన సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా "జై భీమ్" నినాదాలతో ప్రాంగణం మార్మోగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వరప్రసాద్ యాదవ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు ప్రకాష్, రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ, షాద్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ జయ శ్రీకాంత్, కోర్ కమిటీ సభ్యులు చెన్నా బాలరాజ్, యాదయ్య, ప్రసాద్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# అవుతాపురంలో నెరవేరిన దశాబ్దాల కల: అంబేద్కర్ విగ్రహావిష్కరణ

● **ఏళ్ల నిరీక్షణకు తెర.. అవుతాపురంలో కొలువుదీరిన రాజ్యాంగ నిర్మాత**





**తొలి అక్షరం / పెద్ద వంగర ఏప్రిల్ 14:** అవుతాపురం గ్రామ ప్రజల దశాబ్దాల నిరీక్షణ నేటితో ఫలించింది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామంలో ఈరోజు అత్యంత వైభవంగా ఆవిష్కరించారు. గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం పండుగను తలపించింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత, అనేక ప్రయత్నాల అనంతరం నేడు విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం తమకెంతో గర్వకారణంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. బాబాసాహెబ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని గ్రామాభివృద్ధికి తోడ్పడతామని ఈ సందర్భంగా యువత మరియు పెద్దలు ప్రతిజ్ఞ చేశారు. ముఖ్యంగా అంబేద్కర్ యువజన సంఘం సభ్యుల పట్టుదల, గ్రామంలోని పలువురు దాతల ఆర్థిక సహకారంతో ఈ విగ్రహ ఏర్పాటు సాకారమైంది. విగ్రహం కోసం నిధులు సేకరించడం నుండి ప్రతిష్టాపన వరకు యువత చూపిన చొరవను గ్రామస్తులు కొనియాడారు. చాల కాలంగా ఎదురుచూస్తున్న ఈ కల దాతల ప్రోత్సాహంతో నెరవేరడం పట్ల హర్షం వ్యక్తమైంది.ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు ముఖ్య నాయకులు పాల్గొని బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ చూపిన బాటలో నడుస్తూ, సమాజంలో సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకలో కాలనీ వాసులు, అంబేద్కర్ యువజన సభ్యులు, మహిళలు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. జై భీమ్ నినాదాలతో గ్రామం మార్మోగింది. విగ్రహ ఏర్పాటుకు సహకరించిన దాతలను ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఘనంగా సన్మానించింది.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**వెల్‌జర్లలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు**

**సమానత్వం, న్యాయం, స్వేచ్ఛకు కట్టుబడి ముందుకు సాగుదాం అంటూ ప్రతిజ్ఞ**

**గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్**



**తొలి అక్షరం/షాద్ నగర్,ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకున్న సందర్భంగా వెల్ జర్ల గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్, గ్రామ కార్యదర్శి యాదయ్య ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ దోడల వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యులు, ప్రజా సంఘాల తో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివారాలు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... అంబేద్కర్ గారి సేవలు భారతదేశానికి శాశ్వత మార్గదర్శకమని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సోదరభావం వంటి విలువలను ఆయన తన జీవితం మొత్తం ఆచరించి చూపారని తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి హక్కులు కల్పించడమే కాకుండా, ఆ హక్కులను రక్షించే బలమైన వ్యవస్థను కూడా నిర్మించారని కొనియాడారు.నేటి సమాజం అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. విద్య, క్రమశిక్షణ, కృషి ద్వారా వ్యక్తిగతంగా ఎదగడమే కాకుండా, సమాజ అభివృద్ధికి కూడా కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. కులమత భేదాలు లేకుండా అందరూ సమానంగా జీవించే సమాజ నిర్మాణమే అంబేద్కర్ గారి అసలు లక్ష్యమని గుర్తు చేశారు.అలాగే హక్కులతో పాటు విధులను కూడా సమర్థంగా నిర్వర్తించడం ప్రతి పౌరుని బాధ్యత అని అన్నారు. రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛలను సద్వినియోగం చేసుకుంటూ, దేశ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. చట్టాలను గౌరవించడం, సామాజిక బాధ్యతను గుర్తించడం, పరస్పర గౌరవంతో జీవించడం వంటి విలువలు ప్రతి ఒక్కరిలో పెంపొందాలి అని తెలిపారు.అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, విద్యా ప్రాచుర్యానికి, సమాన అవకాశాల కల్పనకు కట్టుబడి ఉండాలని సంకల్పించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తుప్పరి రమేష్, వడ్ల ఆచారి, దేవేందర్, పాత్లవత్ వెంకటయ్య, కావాలి లక్ష్మయ్య, రాజు,బీఎస్పీ నేత తుప్పరి కుమార్, కావాలి జగన్, ఆనిమి గణేష్ గౌడ్, యాదయ్య , కావాలి నరసింహ(కెవిఎం),రామదాసు, కటికెల తిరుపతయ్య, కావాలి జంగయ్య, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు జంగయ్య,ప్రభు, అనిమి బాలరాజ్ గౌడ్,రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మైదం చెరువు తండాలో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

**సమాజ అభ్యున్నతికి అంబేద్కర్ ఆశయాలే మార్గదర్శకం: సర్పంచ్ సోనియా నరేష్ నాయక్**



**తొలి అక్షరం/కొడకండ్ల ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు మైదం చెరువు తండాలో అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామ సర్పంచ్ సోనియా నరేష్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ఆమె అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సమానత్వం, సామాజిక న్యాయం మరియు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషి దేశ చరిత్రలో ఎన్నటికీ మరువలేనిదని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన చూపిన బాటలో నడిచి, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. కులమతాలకు అతీతంగా అందరికీ సమాన హక్కులు కల్పించడమే అంబేద్కర్ లక్ష్యమని, ఆ ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు యువజన నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఈజీఎస్ వాచర్లు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు.

# అణగారిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులను కల్పించిన మహానుభావుడు అంబేద్కర్

**ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**ఈదులపల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్బంగా విగ్రహ ఆవిష్కరణ**

**అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొని నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 14:** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అణగారిన వర్గాల గొంతుక మరియు ఆధునిక భారత రాజ్యాంగ నిర్మాత అని ఆయన కేవలం ఒక కులానికో,వర్గానికో పరిమితమైన నాయకుడు కాదని,సమస్త మానవాళి సమానత్వం కోసం పోరాడిన విశ్వమానవుడని,బహుముఖ ప్రజ్ఞాశాలిగా దేశ నిర్మాణంలో ఆయన పాత్ర అద్వితీయమని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి రెడ్డి అన్నారు. నందిగామ మండలం ఈదులపల్లి గ్రామంలో డా.బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సర్పంచ్ సులోచన గణేష్ గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ అపారమైన మేధస్సు,కుల నిర్మూలన పోరాటం,దళితుల మరియు మహిళల హక్కుల కోసం ఎంతో చేసిన కృషి చేశారాని,అంటరానితనాన్ని రూపుమాపి,సామాజిక సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన ఆయన అణగారిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన హక్కులను కల్పించి,భారతదేశ ప్రగతికి బాటలు వేశారని వారి ఆశయాలను మనమందరం ముందుకు తీసుకెళదామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈదులపల్లి సర్పంచి సులోచన గణేష్ గౌడ్,ఉపసర్పంచ్ సంధ్య శేఖర్,మోత్కూలగూడ సర్పంచ్ లావణ్య రమేష్,వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు,మామిడి పల్లి సర్పంచ్ హనుమంత్ రెడ్డి,మొదల్లగూడ సర్పంచ్ పెండ్యాల అరుణ రాజు,నాగులపల్లి సర్పంచ్ రాధిక అశోక్ రెడ్డి,మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కార్ష్ణ రవీందర్,మాజీ సర్పంచులు రాజుగౌడ్,స్వామి, నర్సిములు,మోత్కూలగుడ ఉపసర్పంచ్ నర్సిములు,మామిడిపల్లి ఉపసర్పంచ్ మామిలపల్లి రాజు,వీర్లపల్లి ఉపసర్పంచ్ నాగయ్య,ఈదులపల్లి మాజీ ఉపసర్పంచ్ గాయత్రీ శ్రీహరి, నాయకులు ముత్యాల నర్సిములు గౌడ్,జయరాం గౌడ్,అశోక్ చారి,అప్సర్ ఖాన్,సత్యనారాయణ,పలు గ్రామాల వార్డు మెంబెర్స్ శ్రీపాల్ రెడ్డి,కారే శ్రీకాంత్,ప్రభాకర్,కుంటేలా నర్సిమ,పూర్ణ,కుమార స్వామి, అనూష శ్రవణ్ గౌడ్,శ్రీధర్ గౌడ్, హన్మంత్ గౌడ్,వడ్ల మౌనిక ప్రవీణ్,యువనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొమ్ములవంచకు మళ్లీ ఆర్టీసీ బస్సు ప్రజల కల సాకారం

**సర్పంచ్ పుప్పాల రవీందర్ కృషి, ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్ నాయక్ సహకారంతో సేవలు పునరుద్ధరణ**


**తొర్రూర్ డిపో ఆధ్వర్యంలో రోజుకు రెండు సార్లు బస్సు సర్వీసులు**




**తొలి అక్షరం/నర్సింహుల పేట ఏప్రిల్ 14:** నర్సింహులపేట మండల కేంద్రంలోని కొమ్ములవంచ గ్రామ ప్రజలకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఆర్టీసీ బస్సు సేవలు మళ్లీ ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) తొర్రూర్ డిపో ఆధ్వర్యంలో ఈ బస్సు సేవలు పునరుద్ధరించబడటం విశేషం. గ్రామ సర్పంచ్ పుప్పాల రవీందర్ పట్టుదలతో పాటు ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్ నాయక్ సహకారం ఈ కార్యక్రమానికి ప్రధాన కారణంగా నిలిచాయి.ఈ సందర్భంగా సర్పంచ్ పుప్పాల రవీందర్ మాట్లాడుతూ "గ్రామ ప్రజల రవాణా సమస్యను దగ్గరగా గమనించాను. చిన్న అవసరాల కోసం కూడా ప్రజలు ఇబ్బందులు పడడం నాకు బాధ కలిగించింది. అందుకే ఈ సమస్యను పరిష్కరించడం నా బాధ్యతగా తీసుకున్నాను. ఆర్టీసీ అధికారులను పలుమార్లు సంప్రదించి, ప్రజాప్రతినిధుల సహకారంతో ఈ బస్సు సేవలను మళ్లీ గ్రామానికి తీసుకురాగలిగాం. ఈ సేవలు అందుబాటులోకి రావడం ద్వారా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వృద్ధులు అందరూ లాభపడతారు. ఇది గ్రామ అభివృద్ధికి కీలక అడుగు" అని తెలిపారు.ఈ బస్సు తొర్రూర్ డిపో నుంచి ప్రారంభమై కొమ్ములవంచ మీదుగా జయపురం వరకు రోజుకు రెండు సార్లు నడవనుంది. దీంతో గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం గణనీయంగా మెరుగుపడనుంది.ఈ బస్సు సేవలు పునరుద్ధరించడంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి దాసరోజు రాజశేఖర్, ఉప సర్పంచ్ దొనికేని రామ్మూర్తి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మైదం మల్లయ్య, వార్డు సభ్యులు, కార్యకర్తలు ముఖ్య పాత్ర పోషించగా, గ్రామ ప్రజలు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ అభివృద్ధి దిశగా మరో కీలక అడుగుగా భావిస్తున్న ఈ ఆర్టీసీ బస్సు సేవలను ప్రజలు పూర్తిగా వినియోగించుకోవాలని స్థానిక నాయకులు కోరుతున్నారు.

# అవుతాపురంలో ఘనంగా రాజ్యాంగ నిర్మాత విగ్రహ ఆవిష్కరణ

**దాతలు, యువజన సంఘం కృషి అభినందనీయం: బీజేపీ సోషల్ మీడియా మండల ఇంచార్జ్ సాయి ప్రసన్న చారి**



**తొలి అక్షరం / పెద్ద వంగర ఏప్రిల్ 14:** పెద్దవంగర మండలం అవుతాపురం గ్రామ చరిత్రలో నేడు ఒక సువర్ణ అధ్యాయం లిఖించబడింది. దశాబ్దాల కాలంగా గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్న కల నేడు సాకారమైంది. గ్రామ పెద్దలు, దాతలు మరియు అంబేద్కర్ యువజన సంఘం సభ్యుల సాహసోపేతమైన కృషి, పట్టుదల వల్ల గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని అత్యంత వైభవంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కొడకండ్ల మండలం తొలి అక్షరం రిపోర్టర్ మరియు మండల బీజేపీ సోషల్ మీడియా ఇంచార్జ్ సాయి ప్రసన్న చారి మాట్లాడుతూ.. అనేక సంవత్సరాల నిరీక్షణ తర్వాత అవుతాపురం నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించుకోవడం గర్వకారణం. ఈ విగ్రహం కేవలం ఒక నిర్మాణం మాత్రమే కాదు, ఇది సమానత్వానికి మరియు సామాజిక చైతన్యానికి ప్రతీక. ఈ కార్యక్రమనికి సహకరించిన ప్రతి ఒక్క దాతకు, అహర్నిశలు శ్రమించిన యువజన సంఘం సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు. ఈ విగ్రహ ఆవిష్కరణ ద్వారా అవుతాపురం గ్రామ కీర్తి మరింత పెరుగుతుందని, బాబాసాహెబ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని గ్రామ యువత ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, యువజన సంఘం ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని అంబేద్కర్ ఆశయ సాధనకు కట్టుబడి తెలిపారు.

తొలి అక్షరం

బుధవారం 15 ఏప్రిల్ 2026

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

• నెక్కొండ మండల బిఆర్ఎస్ నాయకులు



తొలిఅక్షరం/నెక్కొండ ఏప్రిల్ 14: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో మహనీయుడు, భరతమాత ముద్దు బిడ్డ, అన్ని వర్గాల ఆదర్శప్రాయుడు, పీడిత వర్గాల క్రాంతి రేఖ, బాబాసాహెబ్ భీం రావ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘననివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా నెక్కొండ మండల కేంద్రలో గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్, మండల అధ్యక్షులు సంగని సూరయ్య,సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్,మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, మాజీ జడ్పీటీసీ సరోజ హరికిషన్ నాయక్,మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య,మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి,కారింగుల సురేష్,సర్పంచ్ కట్కూరి నరేందర్ రెడ్డి,వాగ్య నాయక్,మాజీ సర్పంచ్ స్వరూప రవి,మాజీ ఉప సర్పంచ్ దేవానబోయిన విరభద్రం,ఈదునూరి వెంకన్న,బక్కి కుమారస్వామి,ఈదునూరి దిలీప్,రేగుల అశోక్, ఊళ్లేరావు మోహన్, చెరుకు వేంకటాద్రి, అక్కినపెల్లి నవీన్, బొల్లపల్లి శ్రవణ్, శ్రీనివాస్, మునిగే అశోక్,ఆకులపెల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

• జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన పట్టణ న్యాయవాదులు

• ముఖ్య అతిథిగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితి








తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 14: ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి భీమ్ రావు రాంజీ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్ లోని న్యాయవాద బార్ అసోసియేషన్ హాల్ లో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ మల్యాల సాహితి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బీరంగూడ జగన్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చెక్కలి శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ ఆశలను సాధించాలని నినదిస్తూ, ఆయన ఆశయాల కోసమై అందరూ పాటుపడాలని, ముఖ్యంగా న్యాయవాదుల కోసం చూపిన మార్గం, రాజ్యాంగ విలువలు స్ఫూర్తితో అందరూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం అధ్యక్షుడు బీరంగూడ జగన్మోహన్ రెడ్డి రోడ్డు భద్రతకు సంబంధించి కార్యక్రమానికి విచ్చేసిన వారితో ప్రతిజ్ఞ చేయించారు.ఉపాధ్యక్షురాలు సబియా సుల్తానా, సంయుక్త కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, క్రీడలు మరియు సాంస్కృతిక కార్యదర్శి శంకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గంజాయి నర్సింలు, విజయ్ కుమార్,పబ్బే శ్రీశైలం, రూప్ సింగ్, నరేష్ కుమార్, మాజీ అధ్యక్షుడు నర్వ వేణుగోపాలరావు న్యాయవాదులు ఇంజమూరి నర్సింలు, శ్రీనివాస్ యాదవ్, చీపిరి చంద్రశేఖర్, ఆంజనేయులు గౌడ్, మర్రి శంకరయ్య, మనోహర్ రెడ్డి, రేవల్లి రామచందర్, నరేంద్రనాథ్, కాసోజు శివ, బొమ్మగల రమేష్, ప్రశాంత్, మణికంఠ, బేరి శ్రీనివాసులు, సాయి, వినయ్ కుమార్, హరీశ్వర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, మాతా శ్రీ జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ అధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్‌కు నివాళులు



తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 14: రాజ్యాంగ కర్త డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణం లోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్స్ బాలరాజ్, అహ్మద్ ఖాన్ (బ్రు స్లీ ) అధ్వర్యంలో కుంగ్ ఫు విద్యార్థులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ 1891 లో మధ్యప్రదేశ్ లో జన్మించిన ఈయన తీవ్రమైన సామాజిక వివక్ష ను ఎదుర్కున్నారనీ అయినా విద్యను ఆయుధం గా చేసుకొని ఉన్నత చదువులు చదివి భారతదేశం లోనే విద్యావంతుల్లో ఒకరిగా నిలిచారు. అంతేకాకుండా ఆయన రాజ్యాంగ నిర్మాత, స్వతంత్ర భారత రాజ్యాంగాన్ని రచించి దేశ పౌరులందరికి స్వేచ్ఛ, సమానత్వం, సోదరాభావం కల్పించడం లో కీలకపాత్ర పోషించారు. అందుకే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ భారతదేశాన్ని అభివృద్ధి పథం లో తీసుకెళ్లి రాజ్యాంగ నిర్మాణం లో ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ తెలిపారు.

# సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ



తొలి అక్షరం/నర్సింహులపేట, ఏప్రిల్ 14 : గ్రామాల్లో సీసీకెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను సమర్థవం తంగా నియంత్రించవచ్చని స్థానిక ఎస్సై మాలోత్ సురేష్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రజల భద్రతను. ఐలోపేతం చేయడానికి నిర్వహించిన " అర్రివే - అలైవ్" కార్యక్రమంలో భాగంగా, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ పెదమాముల యాకయ్య సహకారంతో ఆరు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తుల భద్రతకు ఈ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గ్రామాన్ని గంజాయి రహితంగా అభివృద్ధి చేయడానికి ప్రజల సహకారం అవసరమని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాసా యాకయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్, వార్డు సభ్యులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

# షాద్‌నగర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి

## ఘన నివాళి.. సమానత్వ ఆశయాల సాధనకు పిలుపు: ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్

తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 14: షాద్‌నగర్‌లో దళిత సంఘాల ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్‌కు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందె మోహన్, మున్సిపల్ కమిషనర్ సునీతారెడ్డి, ఇతర నాయకులు నివాళులర్పించారు.దళిత యువ నేత జంగారి రవి ఆధ్వర్యంలో జరిగిన జయంతి సభలో వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకల్లో ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం కాకుండా, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సూచించిన ఆశయాలను తూచా తప్పకుండా పాటించి చరిత్ర సృష్టించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం చేసిన కృషి ప్రపంచానికి మార్గదర్శకమని ఆయన



కొనియాడారు.అంబేద్కర్ ఆలోచనలు భారతదేశ సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక వ్యవస్థకు బలమైన పునాది వేశాయని శంకర్ అన్నారు. ఫెడరల్ వ్యవస్థ బలోపేతానికి, వివక్షరహిత సమాజ నిర్మాణానికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తొలి రెండున్నరేళ్ల పాలనలో దళిత, బహుజన వర్గాల అభ్యున్నతికి విప్లవాత్మక చర్యలు చేపట్టిందని ఆయన వివరించారు.మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలను నిత్యం స్మరించుకుంటూ, రాబోయే తరాలకు చైతన్యం కలిగించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళల అభ్యున్నతి కోసం గత తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేసిందని గుర్తుచేశారు. అంబేద్కర్ ఆశయాల కొనసాగింపుతోనే బహుజన అభ్యున్నతి సాధ్యమని చెప్పారు.కాంగ్రెస్ గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ రఘునాయక్, సిపిఎం నేత రాజు



నాయక్, టీజేఏసీ చైర్మన్ జనార్ధన్, చెంది తిరుపతి రెడ్డి తదితరులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సభలో అంబేద్కర్‌పై కవిత కూడా చదివారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందె మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, ఉప చైర్మన్ బాబర్ ఖాన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్, టిడిపి, సిపిఎం, దళిత, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జయంతి సభ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకుడు జంగారి రవి కృతజ్ఞతలు తెలిపారు.

# చట్టం ముందు అందరూ సమానులే

## మోసపోవద్దు.... ఇతరులను మోసం చేయొద్దు మన హక్కులను మనమే తెలుసుకోవాలి... మనల్ని మనం రక్షించుకోవాలి అదనపు జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితి వేముల నర్వ గ్రామంలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు కార్యక్రమంలో కేశంపేట మండలం మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, సర్పంచ్ సువర్ణ అవగాహన సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి

తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 14: రాజ్యాంగంలో పొందుపరచబడిన ఆర్టికల్స్ ద్వారా దేశ ప్రజలందరికీ ఆర్థిక సమానత్వం, చట్టం ముందు అందరూ సమానమే, అందరికీ విద్యా హక్కు, అందరికీ జీవించే హక్కు, అందరికీ స్వేచ్ఛగా మాట్లాడే హక్కు, అంటరానితనం నిర్మూలన వంటి ఎన్నో హక్కులు కల్పింపబడ్డాయని, మనం మోసపోవద్దని, ఇతరులను మోసం చేయొద్దని, మన హక్కులను మనమే తెలుసుకోవాలని, వాటిని మనమే రక్షించుకోవాలని అదనపు జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితి అన్నారు. ప్రముఖ న్యాయవాది, మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ రూపకర్త డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా కేశంపేట మండలం వేముల నర్వ



గ్రామంలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ స్వాతి రెడ్డి ఆదేశాల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం వేముల నర్వ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితి, ముఖ్యఅతిథిగా కేశంపేట మండలం మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కేశంపేట మండలం సర్కిల్ ఇన్స్పెక్టర్ నరహరి, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాజగోపాల్, వేముల నర్వ గ్రామ సర్పంచ్ సువర్ణ, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ ప్రసన్న, న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బీరంగూడ జగన్మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చెక్కలి శ్రీనివాసమూర్తి, ఉపాధ్యక్షురాలు సబియా సుల్తానా మరియు వేముల నర్వ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. **అతిథులకు సన్మానం** న్యాయ విజ్ఞాన సదస్సుకు హాజరైన విశిష్ట




అతిథి అదనపు జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితి, మండల మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, న్యాయవాద భార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షురాలు, ప్రధాన కార్యదర్శి మరియు కేశంపేట మండల సిఐ ఎస్ఐ లను, కార్యక్రమానికి హాజరైన న్యాయవాదులను గ్రామ సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లు శాలువాలతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామములోని వితంతు మహిళలకు అతిథుల చేతుల మీదుగా చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, క్రీడలు మరియు సాంస్కృతిక కార్యదర్శి శంకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గంజాయి నర్సింలు, విజయ్ కుమార్, రూప్ సింగ్, నరేష్ కుమార్, న్యాయవాదులు వై.శ్రీనివాస్ యాదవ్, ఆంజనేయులు గౌడ్, గంతల నాగరాజు, నరేంద్రనాథ్, బొమ్మ గళ్ళ రమేష్, బేరి శ్రీనివాసులు, వేముల నర్వ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, వేములనర్వ గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు, పారాలీగల్ వాలంటీర్స్ బాల్ రెడ్డి, సంజీవ, అధిక సంఖ్యలో గ్రామ మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# లింగగిరిలో అంబేద్కర్ జయంతి... విగ్రహ వార్షికోత్సవ వేడుకలు



తొలిఅక్షరం/చెన్నారావుపేట ఏప్రిల్ 14: వరంగల్ జిల్లా చెన్నరావుపేట మండల కేంద్రంలోని లింగగిరి గ్రామం లో రాజ్యాంగ నిర్మాత డా.బి.అర్.అంబేద్కర్ జయంతి, విగ్రహ ప్రతిష్టాపన పదవ సంవత్సరం వార్షికోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మాదారపు.మనోజ్ కుమార్ (సి.ఐ.ఎస్.ఎఫ్.సీనియర్. కానిస్టేబుల్)ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మెడబోయిన రజిత కుమార్,ఉప సర్పంచ్ సప్పిడి ప్రియాంక,తో పాటు ముఖ్య అతిథిలు గా జిల్లా అంబేద్కర్ యువజన అధ్యక్షుడు మంకల యాదగిరి ఉపాధ్యక్షులు మాదారపు మాణిక్యం జిల్లా ప్రచార కార్యదర్శి బర్ల ప్రవీణ్ లు హాజరయ్యారు.ఈసందర్భంగా ఉపసర్పంచ్.సప్పిడి.ప్రియాంక, మాట్లాడుతూ..అంబేద్కర్ రాజ్యాంగ రచన లో మహిళా ల సాధికారత చట్టాల ఆధారంగానే తను గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ గా అవకాశం దక్కిందని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో అంబేద్కర్ జీవిత విశేషాలను పంచుకున్నారు.అలాగే సర్పంచ్ మెడబోయిన రజితకుమార్ మాట్లాడుతూ.. అంబేద్కర్ జయంతిని ఎంతో ఘనంగా నిర్వహించిన యూత్ అధ్యక్షులను,యూత్ సభ్యులను అభినందించారు.అదేవిధంగా అంబేద్కర్ అంటే కేవలం దళిత, నిమ్న,పీడిత,కులాల,వర్గాలకు చెందిన వాడు కాదని, సమాజంలో ప్రభుత్వ ఫలాలను,హక్కులను అనుభవిస్తున్న ప్రతి ఒక్కరి కుటుంబ పెద్ద అనివారు తెలియజేశారు. అలాగే వచ్చే సంవత్సరం నుంచి అంబేద్కర్ జయంతి ఉత్సవాలను, గ్రామ పంచాయతీ పాలకవర్గ సొంత ఖర్చులతో గణంగా నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ లు మాదారపు భాస్కర్, బొమ్మన పల్లి గణేష్, (ఎంపీటీసీ) పరకాల లక్ష్మీ రాజన్న వార్డు సభ్యులు,ఉపాధ్యక్షులు మాదారపు రంజిత్, మాదారపు చరణ్, మాదారపు ప్రసాద్, మాదారపు వేణు,మాదారపు రామ్,మాదారపు చంద్రయ్యా, మాదారపు బాబు,మాదారపు రఘు,పసునూరి ప్రణయ్,మైదం ఉదయకిరణ్,ఇండపాక చక్రి, అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# సూరిపల్లిలో దుర్గమ్మ పండగలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 14: వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామ రాంపూర్ తండాలో జరిగిన దుర్గమ్మ పండుగ కార్యక్రమం లో పాల్గొని తండా వాసులకు శుభాకాంక్షలు తెలిపిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్, మండల అధ్యక్షులు సంగని సూరయ్య,సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్,మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్,మాజీ జడ్పీటీసీ సరోజహరికిషన్ నాయక్,మాజీ సొసైటీ చైర్మన్ బండ సత్యనారాయణ రెడ్డి,సూరిపల్లి క్లస్టర్ ఇంచార్జి కారింగుల సురేష్ గౌడ్, సీతారాంపురం సర్పంచ్ కట్కూరి నరేందర్ రెడ్డి,దేవానబోయిన విరభద్రయ్య,సూరిపల్లి సర్పంచ్ గడ్డం రజిత సురేష్ గౌడ్,పార్టీ అధ్యక్షులు చార్ల సుధీర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు మారంపల్లి కొమ్మాలు,సింగారపు గీతాభాస్కర్,మాజీ ఎంపీటీసీ శివరాం,ఉప సర్పంచ్ గడుదుల రాజశేఖర్, నాయకులు పూజారి సాంబయ్య,సోల్లెటి యాదగిరి,వార్డు సభ్యులు మాతంగి రాజు,భూక్యా రమేష్,మరియు మంగళపల్లి వెంకటేశ్వర్లు బోళ్ల కుమార్ ( జెడి ),బొల్లపల్లి శ్రవణ్,అక్కినపెల్లి నవీన్,లాలు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.